జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజలకోసం
కరీంనగర్
జగిత్యాల - రాజన్న సిరిసిల్ల - పెద్దపల్లి
సోమవారం 19-1-2026 | పేజీలు : 12



వేములవాడ, జనవరి, 18: ప్రజాజ్యోతి. మాఘఅమావాస్యపురస్కరించుకుని వేములవాడ రూరల్మండలం నాగయ్యపల్లి గ్రామంలో వెలసిన శ్రీ దుబ్బ రాజేశ్వర స్వామి ఆలయంలో జాతర ఉత్సవాలు అత్యంత వైభవంగా జరుగుతున్నాయి. ఈ సందర్భంగా

## నాగయ్యపల్లిలో వైభవంగా మాఘ అమావాస్య జాతర

### స్వామివారిని దర్శించుకున్న ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

మిగతా 2లో...

# గెలుపు గుర్రాల కోసం వేట

కరీంనగర్,జనవరి 18

మున్సిపల్ ఎన్నికల నిర్వహణకు అధికారులు ఆయా వార్డులు, చైర్మన్ల రిజర్వేషన్లు ఖరారు చేయడంతో ప్రధాన పార్టీలు గెలుపు గుర్రాల కోసం వేటను కొనసాగిస్తున్నాయి. షెడ్యూల్ విడుదల ఏ క్షణం విడుదలైనా ఎన్నికలను పకడ్బందీగా నిర్వహించడానికి అధికారులు సంసిద్ధంగా ఉన్నారు. ఈనేపథ్యంలో ప్రధాన రాజకీయ పక్షాలు మున్సిపల్? చైర్మన్ స్థానాలపై గురి పెట్టి పావులు కదుపుతున్నాయి. ప్రధాన పార్టీల టికెట్లను సొంతం చేసుకోవడానికి ఆశావహులు ముమ్మర ప్రయత్నాలు చేస్తున్నారు. జిల్లాలో మున్సిపాలిటీల్లోని ఆయా వార్డుల్లో ప్రజాభిప్రాయం మేరకే ప్రధాన పార్టీలు టికెట్లను కేటాయించే అవకాశం ఉంది. ఈ విషయంలో సంబంధిత వార్డుల్లోని పార్టీ ద్వితీయ శ్రేణి నాయకులు, ముఖ్య కార్యకర్తల సూచనలను పరిగణనలోకి తీసుకున్న తర్వాతే టికెట్లను ఫైనల్? చేసే అవకాశాలున్నట్లు తెలుస్తోంది. ఒక్కో వార్డులో నలుగురు నుంచి ఐదుగురు ఆశావహులున్నా వారిలో ప్రజల మద్దతు ఎక్కువగా ఎవరి వైపు ఉందనే విషయాలను ఆయా పార్టీల అధిష్టానాలు పరిగణనలోకి తీసుకొని టికెట్లు కేటాయించనున్నాయి.





### “వీబీ- జీ రామ్ జీ చట్టం “ మెరుగైన ఫలితాలే

# లక్ష్యంగా మోదీ సర్కార్

- ప్రజలకు మేలు జరిగే విషయాలు, అంశాలు కాంగ్రెస్ కు నచ్చదు అందుకే వీబీ- జీ రామ్ జీ’ చట్టం పై దుష్ప్రచారం
- బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు మారుతి కిరణ్ కుమార్ బోనేటి

కరీంనగర్ టౌన్ జనవరి 18( ప్రజా జ్యోతి):
వీబీ- జీ రామ్ జీ చట్టం ద్వారా కనీస వేతనాలకు పూర్తి రక్షణలభిస్తుందని, పాత ఎంజీఎన్ఆర్జీఏ చట్టాన్ని ‘వీబీ- జీ రామ్ జీ’ చట్టం నీరుగార్చడం లేదని, మెరుగైన ఫలితాలు లక్ష్యంగా చేపట్టిన దిద్దుబాటు చర్య ఇది అని, “వికసిత్ భారత్ గ్యారంటీ ఫర్ రోజ్‌గార్, ఆజీవికా మిషన్(గ్రామీణ)” చట్టంపై కాంగ్రెస్, ఇతర ప్రతిపక్షాలు చేస్తున్న దుష్ప్రచారాలు,

మిగతా 9లో...




### సమ్మక్క సారక్క జాతర పోస్టర్ ఆవిష్కరించిన ఎమ్మెల్యే సత్యనారాయణ



తిమ్మాపూర్ జనవరి 18( ప్రజాజ్యోతి) :
కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం ఎల్ఎండి కాలనీ ప్రజాభవన్ లో ఆదివారం మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ సమ్మక్క సారక్క జాతర పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈసందర్భంగాడాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ శంకరపట్నం మండలం

మిగతా 2లో...

# తిమ్మాపూర్ లో శ్రీ రామాంజనేయ స్వామి ఆలయ అభివృద్ధి కమిటీ



**ఎల్లారెడ్డిపేట జనవరి 18( ప్రజా జ్యోతి ):** ఎల్లారెడ్డిపేట మండలంలోని రాచర్ల తిమ్మాపూర్ లో నూతనంగా ఎన్నికైన గ్రామపంచాయతీ పాలకవర్గం ఆధ్వర్యంలో శ్రీ రామాంజనేయ స్వామి దేవస్థానం ఆలయ అభివృద్ధి కమిటీని ఏర్పాటు చేసింది కమిటీ అధ్యక్షుడిగా చెట్కూరి దినేష్ గౌడ్ ఉపాధ్యక్షుడిగా అల్లే శంకర్,ఆర్ వెంకట్రావు ప్రధాన కార్యదర్శిగా గట్లా అనిల్, పట్టోరి రాజేశం గుప్తా ,పబ్బ విశ్వనాథన్ గుప్తా సహాకార్యదర్శిగా తీగల నాగరాజ్ ,కాంభోజ రమేష్కోశాధికారిగా కొండ నారాయణ గౌడ్, కొలకాని నరసయ్య కార్యవర్గ కార్యవర్గ సభ్యులను తిరుపతి, ప్రశాంత్, గోపాల్, హనుమంతరావు ,దేవరాజ్ ,హనుమయ్య ,నరసయ్య, భరత్ ,శేఖర్ దేవయ్య ,లింగం ,అనిల్ ,లింగమూర్తి ,భీమయ్య ఎన్నుకున్నారు .ఈ కార్యక్రమంలో అందే సుభాష్, జజ్జరి దేవేందర్ పాలకవర్గ సభ్యులు అన్ని కుల సంఘ పెద్దలు గ్రామస్తులు హాజరయ్యారు.

# తెలంగాణ గ్రామీణ బ్యాంక్ అభివృద్ధిలో ఓబీసీ ఉద్యోగుల పాత్ర కీలకం

## ఓబీసీ ఉద్యోగుల సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కే. శంకర్




**కరీంనగర్ టౌన్, జనవరి 18( ప్రజాజ్యోతి):** తెలంగాణ గ్రామీణ బ్యాంక్ అభివృద్ధిలో ఓబీసీ ఉద్యోగుల పాత్ర అమోఘమని, సంఘటిత శక్తి ద్వారానే ఉద్యోగుల సమస్యలకు పరిష్కారం సాధ్యమవుతుందని బ్యాంక్ ఓబీసీ ఉద్యోగుల సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కే. శంకర్ అన్నారు.ఆదివారం కరీంనగర్‌లోని భగత్ నగర్ వారాహి బాంకెట్ హాల్‌లో తెలంగాణ గ్రామీణ బ్యాంక్ ఓబీసీ వెల్ఫేర్ అసోసియేషన్ కరీంనగర్--జగిత్యాల రీజియన్ల ఉద్యోగుల సమావేశం ప్రాంతీయ కార్యదర్శి ఆలేటి రమేష్ ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా కే. శంకర్ మాట్లాడుతూ, తెలంగాణ గ్రామీణ బ్యాంక్ రాష్ట్రంలో రెండవ అతిపెద్ద బ్యాంకుగా ఎదగడంలో ఓబీసీ ఉద్యోగుల సేవలు మరువలేనివని తెలిపారు.సమావేశంలో ఉద్యోగుల బదిలీలు, పదోన్నతులు, రోజువారీ పనుల్లో ఎదురవుతున్న సమస్యలు, వాటి పరిష్కారాలపై చర్చించారు. ఉద్యోగుల సంక్షేమం కోసం సంఘం నిరంతరం కృషి చేస్తుందని నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్యాంక్ ఓబీసీ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర, ప్రాంతీయ నాయకులు, పెద్ద సంఖ్యలో ఓబీసీ ఉద్యోగులు పాల్గొన్నారు.

# సమ్మక్క సారక్క జాతర పోస్టర్ ఆవిష్కరించిన ఎమ్మెల్యే సత్యనారాయణ




**తిమ్మాపూర్ జనవరి 18( ప్రజాజ్యోతి) :** కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం ఎల్ఎండి కాలనీ ప్రజాభవన్ లొ ఆదివారం మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ సమ్మక్క సారక్క జాతర పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈసందర్భంగాడాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ శంకరపట్నం మండలం కేశవపట్నం గ్రామంలో ఈనెల 28వ తేదీ నుంచి మూడు రోజులపాటు జరిగే సమ్మక్క సారక్క జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అవసరమైన అన్ని సౌకర్యాలు నిర్వాహకులు కల్పించినట్లు చెప్పారు. భక్తులు అధిక సంఖ్యలో తరలి వచ్చి వనదేవతల అనుగ్రహం పొందాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో కేశపట్నం సమ్మక్క సారక్క జాతర చైర్మన్ గుర్రం స్వామి గౌడ్, టెంపుల్ కార్య నిర్వహణ అధికారి మారుతీరావు, శంకరపట్నం మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గోపగోని బసవయ్య గౌడ్, ధర్మకర్తలు గొడిశాల శ్రీనివాస్, గుర్రం బుచ్చయ్య గౌడ్, గుర్రం శ్రీనివాస్, జనగాం శ్రీనివాస్,బొజ్జ కోటి, మేకల కోటి, షారుక్ తదితరులు పాల్గొన్నారు.

# నాగయ్యపల్లిలో వైభవంగా మాఘ అమావాస్య జాతర

## స్వామివారిని దర్శించుకున్న ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్



**వేములవాడ, జనవరి, 18: ప్రజాజ్యోతి.** మాఘ అమావాస్య పురస్కరించుకుని వేములవాడ రూరల్మండలం నాగయ్యపల్లి గ్రామంలో వెలసిన శ్రీ దుబ్బ రాజేశ్వర స్వామి ఆలయంలో జాతర ఉత్సవాలు అత్యంత వైభవంగా జరుగుతున్నాయి. ఈ సందర్భంగా స్థానిక ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలునిర్వహించారు. ఆలయానికిచేరుకున్నఎమ్మెల్యేకుఅర్చకులు ,గ్రామస్తులుఘనస్వాగతంపలికారు. అనంతరం ఆయన స్వామి వారికి మొక్కులు చెల్లించుకుని, నియోజకవర్గ ప్రజలు అందరు, సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు.. ఈకార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట పట్టణ ప్రముఖులు,వివిధ గ్రామాల నుండి వచ్చిన భక్తులు, ప్రజాప్రతినిధులు మరియు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. జాతర నేపథ్యంలో ఆలయ పరిసరాలు భక్తుల రాకతో సందడిగా మారాయి. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ రొండి రాజు. కాంగ్రెస్, మండలశాఖ,అధ్యక్షుడు,వకులభరణం. శ్రీనివాస్ . గ్రామ, సర్పంచ్. మల్లేశం. ఇండి న్యూస్, ఛానల్, బండి . రజనీకాంత్,అచ్చ. వినోద్, పూజారి. మాసం. మల్లేశం,మారం. రాజేశం. గ్రామస్తులు ప్రజా ప్రతిని ధులు సర్పంచులు తదితరులు ఉన్నారు..

# పెద్ద అన్నారంలో సంక్రాంతి ముగ్గుల పోటీలు



**మానకొండూర్, జనవరి 18( ప్రజాజ్యోతి):** మానకొండూరు మండలంలోని పెద్ద అన్నారం గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో సంక్రాంతి పండుగ సందర్భంగా ముగ్గుల పోటీలు ఘనంగా నిర్వహించారు. గ్రామ సర్పంచి బొట్ల స్వరూప కిషన్, ఉపసర్పంచి, వార్డు సభ్యుల నేతృత్వంలో జరిగిన ఈ పోటీల్లో 25 మంది మహిళలు పాల్గొన్నారు.పోటీల్లో కొలిపాక విహాన్వి మొదటి బహుమతి, కొలిపాక రేణుక రెండో బహుమతి, ఉషా కోయిల సంగీత మూడో బహుమతి సాధించారు. న్యాయ నిర్ణేతలుగా ఆర్ఎం పి అరుకాల సంజీవరెడ్డి, ఉమ్మడి జిల్లా మహిళా సాధికారిక కోఆర్డినేటర్ఆరెల్లి అరుణప్రభంజన్, భాగ్య వ్యవహరించారు. విజేతలతో పాటు మిగతా 22 మందికి కన్సోలేషన్ బహుమతులు అందజేశారు.గ్రామ మహిళలు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొనడంతో పండుగ వాతావరణంలో కార్యక్రమం ఉత్సాహంగా జరిగింది. ఇలాంటి పోటీలు గ్రామంలో ఆనందాన్ని నింపాయని పాల్గొన్నవారు తెలిపారు.


# దర్గాలో వెలిచాల ప్రత్యేక ప్రార్థనలు



**కరీంనగర్ టౌన్, జనవరి 18 (ప్రజాజ్యోతి):** కరీంనగర్ హౌసింగ్ బోర్డ్ కాలనీ తీగల వంతెన సమీపంలో ఉన్న దర్గాలో ఆదివారం కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు. అర్బన్ బ్యాంకు మాజీ డైరెక్టర్ వజీర్ ఆధ్వర్యంలో ఈ ప్రార్ధనలు జరిగాయి. ఈ సందర్భంగా దర్గా కమిటీ సభ్యులు వెలిచాల రాజేందర్రావును ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో దర్గా కమిటీ సభ్యులు కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆకుల ఉదయ్ గండి రాజేశ్వర్ చిందం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# వేములవాడ మున్సిపల్ పోరులో జనరల్ అభ్యర్థులు

**వేములవాడ, జనవరి, 18: ప్రజాజ్యోతి.** వేములవాడ పురపాలక సంఘము, చైర్మన్గా పురుషులు కు మొదటి సారి అవకాశం దక్కనుంది. మేజర్ గ్రామ పంచాయతీగా ఉన్న వేములవాడ ను 2011లో నగర పంచాయతీ అప్ గ్రెడ్ చేశారు. 2014లో జరిగిన ఎన్నికల్లో బి. సి. మహిళాకు చైర్ పర్సన్ స్థానం కేటాయించగా, నామాల. ఉమా ఎన్నికయ్యారు, 2020ఎన్నికల్లో బి. సి మహిళా కోటాలో రామతీర్థపు. మాధవి చైర్ పర్సన్ అయ్యారు. ఈసారి చైర్ పర్సన్ స్థానాన్ని బి. సి జనరల్ కు కేటా యించడంతో ఆశవాహులసంఖ్య పెరిగింది.



వేములవాడలోప్రతివార్డ్‌లోకాంగ్రెస్‌పార్టీటిక్కెట్‌ఆశవాహులుసంఖ్యఎక్కువగాఉంది,బి.జె.పి,పార్టీలోకూడాపోటీనెలకొంది,బి.ఆర్.ఎస్.లోకూడపోటీఉంది.ఏమేరకుపార్టీలలోఅభ్యర్థులునునేతలుసముదాయించిసంఖ్యతతో పనిచేయిస్తారోవేచిచూడాలి..

# మున్సిపల్ ఎన్నికల్లో బీసీలకు కాంగ్రెస్ మొండిచెయ్యి

## గుంజపడుగు హరిప్రసాద్



కరీంనగర్ టౌన్, జనవరి 18( ప్రజాజ్యోతి):మున్సిపల్ ఎన్నికల్లో బీసీలకు కాంగ్రెస్ పార్టీ మొండిచెయ్యి చూపిందని తెలంగాణ జాగృతి కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు గుంజపడుగు హరిప్రసాద్ విమర్శించారు. కామారెడ్డి డిక్లరేషన్ పేరుతో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ఇస్తామని హామీ ఇచ్చి అసెంబ్లీ ఎన్నికల్లో ఓట్లు దండుకున్న కాంగ్రెస్ పార్టీ, ఇప్పుడు బీసీ రిజర్వేషన్లనుక్రమంగాతగ్గిస్తోందన్నారు.గ్రామపంచాయతీ ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్లను భారీగా కోతపెట్టిన ప్రభుత్వం, ఇప్పుడు మున్సిపల్ ఎన్నికల్లోనూ అదే విధానాన్ని అమలు చేస్తోందని ఆరోపించారు. గత మున్సిపల్ ఎన్నికల్లో 34 శాతం రిజర్వేషన్ ఉండగా, ప్రస్తుతం బీసీలు రాష్ట్ర జనాభాలో 56 శాతం ఉన్నప్పటికీ కేవలం 31 శాతం రిజర్వేషన్ మాత్రమే కల్పించారని తెలిపారు.దేశవ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ బీసీలకు అన్యాయం చేస్తోందని, తెలంగాణలోనూ బీసీలను రాజకీయంగా అణచివేస్తోందని హరిప్రసాద్ మండిపడ్డారు. బీసీ రిజర్వేషన్ అంశంపై రాహుల్ గాంధీ సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. రానున్న రోజుల్లో కాంగ్రెస్ పార్టీకి ప్రజాక్షేత్రంలో తగిన గుణపాఠం తప్పదని హెచ్చరించారు.

# ఘనంగా ఎన్టీఆర్ 30వ వర్ధంతి

కరీంనగర్ టౌన్, జనవరి 18( ప్రజాజ్యోతి): తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారక రామారావు 30వ వర్ధంతి వేడుకలను కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ కార్యాలయంలో ఘనంగా



నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా టిడిపి కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ అధ్యక్షులు వంచ శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు.మొదట కార్యాలయంలో ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన అనంతరం మానేరు బ్రిడ్జి వద్ద ఉన్న ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. అనంతరం హౌసింగ్ బోర్డ్ కాలనీలోని శ్రీ వీరబ్రహ్మేంద్రస్వామి ఆశ్రమంలో అన్నదానం, పండ్ల పంపిణీ కార్యక్రమాలను నిర్వహించారు.ఈ సందర్భంగా వంచ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, ఎన్టీఆర్ తెలుగువారి ఆత్మగౌరవానికి ప్రతీక అని, పేద, బడుగు, బలహీన వర్గాల సంక్షేమం కోసం అనేక చారిత్రాత్మక పథకాలు అమలు చేశారని గుర్తు చేశారు. ఎన్టీఆర్ చేసిన సేవలకు గుర్తింపుగా ఆయనకు భారతరత్న ఇవ్వాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. అలాగే ఎన్టీఆర్ ఆశయాలను ముందుకు తీసుకెళ్లేందుకు పార్టీ శ్రేణులు కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో పలువురు టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# వెంకటేశ్వర కార్మిక సంఘం ఆధ్వర్యంలో కార్యవర్గం ఏర్పాటు

చొప్పదండి, జనవరి 18 (ప్రజా జ్యోతి): చొప్పదండి మండలం గుమ్లాపూర్ లోశ్రీ వెంకటేశ్వర కార్మిక సంఘంఆధ్వర్యంలో నూతన కార్యవర్గాన్ని ఏర్పాటు చేసుకున్నారు. గౌరవ అధ్యక్షులుగా ముద్దంకుమార్, చిర్ర తిరుపతి, అధ్యక్షులు గా



కోలపురి సాగర్, ఉపాధ్యక్షులుగా బత్తుల నర్సింగం, క్యాషియర్ గా కొలపురి కార్తిక్ ప్రధాన కార్యదర్శి గా గజ్జల లక్ష్మణ్,ప్రచార కార్యదర్శి గా గజ్జల రాములు,చిట్టి ఏజెంట్లు గా బత్తుల హరీష్, కోలపురి హరీష్ బాబు, గౌరవసలహాదారులు గా వెల్మ రఘుపతి రెడ్డి, రామడుగు రాజయ్య,కార్యవర్గ సభ్యులు గా గడుగు కొమురయ్య, చిర్ర మల్లేష్ ఉయ్యాల మల్లయ్య, రామడుగు కనకయ్య తదితరులను ఎన్నుకున్నారు.

# ఫుట్ బాల్ పోటీలకు ఎంపికైన అమ్మాయికి ఆర్థిక సహాయం

చొప్పదండి, జనవరి 18 (ప్రజా జ్యోతి): జాతీయస్థాయి ఫుట్బాల్ పోటీలకు ఎంపికైన అమ్మాయి ప్రతిభను గుర్తించి చొప్పదండి పట్టణ బిజెపి అధ్యక్షుడు చిల్లా శ్రవణ్ కుమార్ అమ్మాయికి సన్మానం చేసి ఆర్థిక సహాయం అందించారు.3 వ వార్డ్ కు చెందిన గుజ్జేటి మల్లేశం కూతురు గుజ్జేటి అశ్విత జాతీయ స్థాయి ఫుట్ బాల్ క్రీడా పోటీలకు ఎంపికయ్యారు. ఈ నెల 21 తేదీన మణిపూర్ లోని ఇంఫల్ లో జరగనున్న జాతీయ స్థాయి పోటీలకు వెళ్లాల్సి ఉంది. కాని ప్రయాణ ఖర్చులు భారంగా ఉండడం తో వారి ఆర్థిక పరిస్థితి బాగాలేకపోవడంతో బిజెపి నేత చిల్ల శ్రవణ్ ను సంప్రదించారు.దీంతో అమ్మాయి ప్రతిభ గుర్తించి శాలువతో సత్కరించి రు .10000 ఆర్థిక సహాయం అందజేశారు.ఈ కార్యక్రమంలో 3 వ వార్డు వాస్తవ్యులు గౌరవేణి ఐలయ్య, గౌరవేని నరసయ్య, కొమ్మనవేని విఠల్,చిల్ల శ్రీను,చిల్ల మహేష్,గౌరవేణి మధు,పొన్నాలరాజేష్,రాహుల్,అభి,మని



సాయి,సాయి తేజ ,మనోజ్,అజయ్,త్రినేష్,మనీష్ తదితరులు పాల్గొన్నారు.

# మున్నూరు కాపు డైరీ ఆవిష్కరణకు ఎమ్మెల్యే గంగులకు ఆహ్వానం

కరీంనగర్ టౌన్, జనవరి 18( ప్రజాజ్యోతి): తెలంగాణ రాష్ట్ర మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో నిర్వహించనున్న డైరీ ఆవిష్కరణ మహోత్సవానికి హాజరుకావాల్సిందిగా మాజీ మంత్రి, కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్‌ను రాష్ట్ర మున్నూరు కాపు సంఘం అధ్యక్షులు పుట్ట పురుషోత్తం రావు ఆహ్వానించారు. ఆదివారం గంగుల కమలాకర్ నివాసంలో సంఘం బాధ్యులు కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసి, ఈ నెల 25న సికింద్రాబాద్‌లో జరిగే కార్యక్రమానికి ఆహ్వాన పత్రాన్ని అందజేసి శాలువాతో సత్కరించారు.ఈ సందర్భంగా పుట్ట పురుషోత్తం రావు మాట్లాడుతూ, డైరీ ఆవిష్కరణతో పాటు ఇటీవల జరిగిన పంచాయతీ ఎన్నికల్లో గెలుపొందిన మున్నూరు కాపు సర్పంచ్‌లను సన్మానించనున్నట్లు తెలిపారు. బహుజనుల



రాజ్యాధికారానికి కాపులంతా కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మున్నూరు కాపు సంఘం రాష్ట్ర, జిల్లా నాయకులు పాల్గొన్నారు.

# కరీంనగర్ అభివృద్ధి కాంగ్రెస్ నేతలకు కనబడడం లేదా

## మాజీ మేయర్ సునీల్ రావు



కరీంనగర్ టౌన్, జనవరి 18 (ప్రజాజ్యోతి): నగరంలో గత ఆరు సంవత్సరాలుగా జరిగిన అభివృద్ధి కాంగ్రెస్ పార్టీ నాయకుల కళ్లకు కనబడటం లేదని బీజేపీ నాయకులు, మాజీ మేయర్ యాదగిరి సునీల్ రావు మండిపడ్డారు. ఆదివారం కరీంనగర్‌లో విడుదల చేసిన పత్రిక ప్రకటనలో ఆయన మాట్లాడుతూ, అభివృద్ధి చెందిన రోడ్లు, వీధి దీపాలు, పార్కులు, వాకింగ్ ట్రాకులు, ఓపెన్ జిమ్‌లు, హైలాండ్ జంక్షన్లు, ట్రాఫిక్ సిగ్నల్స్, సీసీ కెమెరాలు, 24 గంటల తాగునీటి సరఫరా, వైకుంఠధామాలు కాంగ్రెస్ నేతలకు కనబడడం లేదా అని ప్రశ్నించారు.కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ నాయకత్వంలో గత ఆరు సంవత్సరాల్లో కరీంనగర్ నగరపాలక సంస్థ అభివృద్ధికి దాదాపు రూ.1000 కోట్ల నిధులు తీసుకొచ్చామని, అదనంగా ఆర్‌ఓబీ తదితర పనులకు మరో రూ.200 కోట్లు మంజూరయ్యాయని తెలిపారు. అధికారంలోకి వచ్చి రెండేళ్లు గడిచినా కాంగ్రెస్ ప్రభుత్వం నగర అభివృద్ధికి ఒక్క రూపాయి కూడా తీసుకురాలేదని విమర్శించారు.తమ వైఫల్యాలను కప్పిపుచ్చుకునేందుకే బీజేపీపై, బండి సంజయ్‌పై అనవసర ఆరోపణలు చేస్తున్నారని ఆరోపించారు. రానున్న మున్సిపల్ ఎన్నికల్లో కరీంనగర్ ప్రజలు బీజేపీకి మేయర్ పీఠాన్ని అప్పగించేందుకు సిద్ధంగా ఉన్నారని ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్ నేతలకు దమ్ముంటే సీఎం నుంచి నిధులు తెచ్చి నగరాన్ని అభివృద్ధి చేసి చూపాలని సవాల్ విసిరారు.

# జాతీయ స్థాయి క్రికెట్ పోటీలకు ఎంపికైన పారమిత విద్యార్థులు

కరీంనగర్ బ్యూరో, జనవరి 18( ప్రజాజ్యోతి): ఇటీవల క్రికెట్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో హైదరాబాద్ లో జరిగిన రాష్ట్ర స్థాయి ఎంపిక పోటీలలో పారమిత హెరిటేజ్ పాఠశాలకు చెందిన 9వ తరగతి విద్యార్థులు పి. శ్రీ రిత్విక్, జి. అభిలాష్ లు అత్యంత ప్రతిభ కనబరిచి ఈ నెల 19 నుండి 22 వ తేదీ వరకు క్రికెట్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో మహారాష్ట్ర లోని నాగపూర్ లో జరగనున్న 36 వ జాతీయ స్థాయి సీనియర్స్ మెన్ క్రికెట్ ఛాంపియన్ షిప్ పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు గోపీకృష్ణ తెలిపారు.జాతీయ స్థాయికి ఎంపికైన విద్యార్థులను పాఠశాల చైర్మన్ డా।। ఇ. ప్రసాదరావు, డైరెక్టర్లు ప్రసూన, అనూకర్ రావు, రశ్మిత, రాకేశ్,



వి.యు.యం.ప్రసాద్, వినోద్ రావు, కె.హన్మంతరావు ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమం లో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు గోపికృష్ణ, సమన్వయ కర్తలు నాగరాజు, రాము, వ్యాయామ ఉపాధ్యాయులు జి.మహేష్, యస్. రాజు .సి హెచ్.సాజన్ లు పాల్గొన్నారు.

# కార్పొరేషన్ ఎన్నికల్లో కాంగ్రెస్‌కే మద్దతు ఇవ్వాలి

**వెలిచాల రాజేందర్ రావు**



**కరీంనగర్ టౌన్, జనవరి 18 (ప్రజాజ్యోతి):** కరీంనగర్ నగరాన్ని, 48వ డివిజన్‌ను అభివృద్ధిలో అత్యున్నత స్థాయికి తీసుకెళ్లాలంటే కాంగ్రెస్ పార్టీకి ప్రజలు మద్దతు ఇవ్వాలని కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ ఇన్‌చార్జి వెలిచాల రాజేందర్ రావు పిలుపునిచ్చారు. ప్రజాసేవే తన ప్రధాన లక్ష్యమని, తన తండ్రి మాజీ ఎమ్మెల్యే జగపతిరావు బాటలో నడుస్తూ నిస్వార్థంగా సేవ చేస్తానని, నయా పైసా ఆశించనని స్పష్టం చేశారు.ఆదివారం 48వ డివిజన్‌లో మాజీ కార్పొరేటర్ మీసా రమాదేవి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కాంగ్రెస్ పార్టీ కార్యాలయాన్ని రాజేందర్ రావు ప్రారంభించారు. అనంతరం డివిజన్‌లో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలతో కలిసి బస్తీబాట నిర్వహించి ఇంటింటా ప్రచారం చేపట్టారు. మహిళలు మంగళహారతులు, ఒగ్గుడోలు కళాకారుల డప్పు చప్పుళ్ల మధ్య అడుగడుగునా ఆయనకు ఆత్మీయ స్వాగతం పలికారు.ఈ సందర్భంగా రాజేందర్ రావు మాట్లాడుతూ రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని గెలిపిస్తే కరీంనగర్ పట్టణాన్ని సమగ్రంగా అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చారు.బీఆర్ఎస్ పాలనలో అవినీతి, అక్రమాలు, భూకబ్జాలు పెరిగాయని, అప్పట్లో కరీంనగర్లో అప్పటి సీపీ అభిషేక్ మహంతి 20 మంది బీఆర్ఎస్ నేతలను అరెస్టు చేయడం సంచలనంగా మారిందని ఆరోపించారు. బీఆర్ఎస్, బీజేపీలకు ఓటు వేయడం వృథా అని, కాంగ్రెస్‌తోనే కరీంనగర్ అభివృద్ధి సాధ్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ మీసా రమాదేవి, కాంగ్రెస్ నాయకులు, మహిళా నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పార్టీ మారినట్టు వచ్చిన వార్తల్లో వాస్తవం లేదు

**మాజీ కార్పొరేటర్ సుధగోని మాధవి కృష్ణ గౌడ్**



**కరీంనగర్ టౌన్, జనవరి 18( ప్రజాజ్యోతి):** రేకుర్తి డివిజన్‌కు చెందిన మాజీ కార్పొరేటర సుధగోని మాధవి కృష్ణ గౌడ్ తాము పార్టీ మారినట్టు వచ్చిన వార్తల్లో ఎలాంటి వాస్తవం లేదని తీవ్రంగా ఖండించారు. ఈ మేరకు సోమవారం ఆమె ఒక ప్రకటన విడుదల చేశారు.ఇటీవల డివిజన్ పర్యటనలో భాగంగా కాంగ్రెస్ పార్టీకి చెందిన వెలిచాల రాజేందర్ రావు తమ ఇంటికి వచ్చారని, అతిథిగా వచ్చిన వారిని మర్యాదపూర్వకంగా ఆహ్వానించి శాలువాతో సత్కరించామని తెలిపారు. అయితే ఆ సమయంలో తమకు తెలియకుండా కాంగ్రెస్ పార్టీ కండువాలను కప్పారని, వెంటనే వాటిని తొలగించామని పేర్కొన్నారు. ఆ సందర్భాన్ని కొందరు దురుద్దేశంతో ఫోటోలు తీసి మీడియాకు అందించారని, దీనివల్ల తీవ్ర మనస్తాపానికి గురయ్యామని తెలిపారు.గతంలో ఇండిపెండెంట్‌గా గెలిచి కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ సమక్షంలో టీఆర్ఎస్‌లో చేరిన విషయాన్ని గుర్తు చేశారు. ఆయన నాయకత్వంలో డివిజన్‌ను అభివృద్ధి చేశామని, అలాంటి పరిస్థితుల్లో పార్టీ వీడే ప్రసక్తే లేదన్నారు. రానున్న మున్సిపల్ ఎన్నికల్లో 19వ డివిజన్ నుంచి బీఆర్ఎస్ అభ్యర్థిగా పోటీ చేసి భారీ మెజార్టీతో గెలుస్తామని ధీమా వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే గంగుల కమలాకర్ వెంటే ఉంటామని, బీఆర్ఎస్‌ను వీడే ఆలోచన లేదని స్పష్టం చేశారు.

# నేతకాని వర్గానికి ప్రాధాన్యత ఇచ్చిన పార్టీకే మద్దతు

**- తెలంగాణ వ్యాప్తంగా మున్సిపాలిటీల్లో సముచిత అవకాశం కల్పించాలి**

**- దుర్గం నగేష్ డిమాండ్**



**ఎన్టీపీసీ,(ప్రజాజ్యోతి) జనవరి 18:** మున్సిపల్ ఎన్నికల్లో నేతకాని వర్గానికి రాజకీయంగా తగిన ప్రాధాన్యత కల్పించే పార్టీకే తమ సంపూర్ణ మద్దతు ఉంటుందని నేతకాని జేఏసీ నాయకుడు దుర్గం నగేష్ స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు.తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అన్ని మున్సిపాలిటీల్లో నేతకాని సామాజిక వర్గానికి జనాభా, ఓటు బలం మేరకు కార్పొరేటర్, కౌన్సిలర్ సీట్లు కేటాయించాలని ఆయన డిమాండ్ చేశారు. ఇప్పటివరకు రాజకీయ పార్టీలు నేతకాని వర్గాన్ని కేవలం ఓటు బ్యాంకుగా మాత్రమే చూస్తూ, ఎన్నికల్లో ప్రతినిధిత్వం ఇవ్వడంలో తీవ్ర వివక్ష చూపుతున్నాయని విమర్శించారు. రాష్ట్రవ్యాప్తంగా, కార్పొరేషన్, మున్సిపాలిటీలో నేతకాని వర్గానికి గణనీయమైన ఓటర్లు ఉన్నప్పటికీ గత ఎన్నికల్లో ఒక్క సీటు కూడా ఇవ్వకపోవడం అన్యాయమని పేర్కొన్నారు. జెండాలు మోసే కార్యకర్తలుగా మాత్రమే వాడుకొని, ఎన్నికల అనంతరం పక్కన పెట్టే ధోరణిని ఇకపై సహించేది లేదని స్పష్టం చేశారు.రాబోయే కార్పొరేషన్/ మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్, బీఆర్ఎస్, బీఎస్పీ బిజెపి సహా అన్ని రాజకీయ పార్టీలు నేతకాని వర్గానికి సముచిత సంఖ్యలో సీట్లు కేటాయించాలని డిమాండ్ చేశారు. ఏ పార్టీ అయితే నేతకాని వర్గానికి న్యాయం చేస్తూ టికెట్లు కేటాయిస్తుందో, ఆ పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం నేతకాని సంఘాలన్నీ ఏకతాటిపై నిలబడి సంపూర్ణంగా మద్దతు ఇస్తాయని తెలిపారు.గతంలో నేతకాని వర్గాల ఐక్యతతో ఎంపీని, ఎమ్మెల్యేతోపాటు అనేక స్థానాల్లో సర్పంచులను, ఎంపీటీసీలను జడ్పిటిసిలను, గెలిపించిన చరిత్ర ఉందని గుర్తు చేశారు. తమ డిమాండ్లను విస్మరిస్తే రాబోయే ఎన్నికల్లో నేతకాని వర్గాల రాజకీయ శక్తి ఏమిటో చూపించడానికి సిద్ధంగా ఉన్నామని హెచ్చరించారు.

# కరంట్ షాక్ తో ఎద్దు మృతి



**వేములవాడ, జనవరి, 18: ప్రజాజ్యోతి:** వేములవాడ రూరల్ మండలం, లింగంపల్లి గ్రామంలో, విద్యుత్ షాక్ తో ఎద్దు మృతి చెందింది. రైతు దుమల. దేవయ్య పొలం లో పనులు ముగించుకొని పశువులపాకకు వస్తుండగా, రోడ్ ప్రక్కన వేలాడుతున్న విద్యుత్ తీగలు ప్రమాద వశాత్తు ఎద్దుకు తగిలాయి. దీనితో ఎద్దు అక్కడిక్కడే ప్రాణాలు విడిచింది. 80వేల విలువ కలిగిన ఎద్దు మరణించడంతో రైతు దేవయ్య, కన్నీరు మున్నీర్ గావిలపించాడు. సంబందింత అధికారులు తక్షణమే స్పందించి ఆదుకోవాలి అని కోరాడు.

# సమ్మక్క సారలమ్మ జాతరకు ఎమ్మెల్యేకు ఆహ్వానం



**చొప్పదండి, జనవరి 18 (ప్రజా జ్యోతి):** చొప్పదండి మండలం గుమ్లాపూర్ లో జరిగే సమ్మక్క -సారలమ్మ జాతర కు రమ్మని చొప్పదండి శాసనసభ్యులు, కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు మేడిపల్లి సత్యం ను నిర్వాహకులు ఆహ్వానించారు. సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే తప్పకుండ వస్తానని ,అమ్మ వార్లను దర్శించుకుంటానని అన్నారు. జాతర పోస్టర్ ను కమిటీ సభ్యులతో కలిసి ఆవిష్కరించారు. భక్తులకు ఇబ్బంది కలుగకుండా అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేయాలనీ ఎమ్మెల్యే సూచించారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డీ, సర్పంచ్ లింగాల ఆనంద్, సమ్మక్క -సారలమ్మ కమిటీ చైర్మన్ సంధవేణి రాజు,మార్కెట్ వైస్ చైర్మన్ మునిగాల రాజేందర్, జనరల్ సెక్రటరీ కోలపురి శ్రీకాంత్, మాజీ సర్పంచ్ మండల లస్మయ్య, ఉపసర్పంచ్ ఇనుకొండ రమణ రెడ్డీ,కమిటీ సభ్యులు బుర్ర తిరుపతి, కోలపురి నాంపల్లి, కర్రే కాంతం, ఉప్పు కర్ణాకర్, సామానపల్లి శ్రీనివాస్, బత్తుల హరీష్ తదితరులు పాల్గొన్నారు.

# ఆర్నకొండలో ఉచిత వైద్య శిబిరం

**చొప్పదండి, జనవరి 18 ( ప్రజా జ్యోతి):** చొప్పదండి మండలం ఆర్నకొండలో గ్రామపంచాయతీ 5వ వార్డు సభ్యులు కాయిత సాయి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిభిరం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్కే హాస్పిటల్ వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ శిభిరం లో ఉచితంగా బీపీ,షుగర్ పరీక్షలతో పాటు పలువురికి వివిధ పరీక్షల నిమిత్తం రక్త నమూనాలు సేకరించి కావలసిన మందులు అందించారు. కార్యక్రమంలో వైద్యులు బండారి రాజుకుమార్, సాయికృష్ణ, ప్రియ, భాజపా మండల అధ్యక్షులు మొగిలి మహేష్, సర్పంచ్ వడ్లూరి లక్ష్మి - భూమయ్య, ఉప సర్పంచ్ అనీల్ , దుశాంత్ రెడ్డి, మధుసూదన్ రెడ్డి , వెంకటరమణ , గుంట ఐలయ్య, రాపెల్లి శ్రీనివాస్, వార్డు సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.




# గొల్లపల్లి గాలం గుట్ట లో మాఘ అమావాస్య వేడుకలు

**బిఆర్ఎస్ అధ్యక్షుడు తోట ఆగయ్య**

**ఎల్లారెడ్డిపేట జనవరి 18( ప్రజాజ్యోతి ):** ఎల్లారెడ్డిపేట మండలంలోని రాచర్ల రాచర్ల గొల్లపల్లి" గాలం గుట్ట" ఆంజనేయస్వామి దేవాలయంలో మాఘ అమావాస్య వేడుకలను నిర్వహించారు. బిఆర్ఎస్ అధ్యక్షుడు తోట ఆగయ్య సందర్శించారు. గ్రామంలోని అధిక సంఖ్యలోభక్తులు హాజరయ్యారు. వేద పండితులు రఘురాంశర్మ గీతా మందిరం వారి చేత ప్రత్యేక భజన కార్యక్రమాన్ని నిర్వహించి, అన్నదానాన్ని నిర్వహించారు. పాలకవర్గం ఆలయ కమిటీ అధ్యక్షులు సభ్యులు ఘనంగా ఏర్పాట్లు నిర్వహించారు.



## కాంగ్రెస్ పార్టీలో చేరిన బీజేపీ నాయకులు బోనాల శివ



**వేములవాడ, జనవరి, 18: ప్రజాజ్యోతి.**
వేములవాడపట్టణంకుచెందిన,బోనాల.,శివ,యువజన,నాయకుడు,ఆదివారంరోజున,తన150మందిఅనుచరులుతో,కాంగ్రెస్,పార్టీలో చేరారు.కండువా కప్పి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించిన రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్.వేములవాడ పట్టణ బీజేపీ పార్టీకి మున్సిపల్ ఎన్నికల ముందుభారీ షాక్ తగిలింది..బీజేపీ వేములవాడ పట్టణ ప్రధాన కార్యదర్శి రాజన్న యూత్ అధ్యక్షుడు బోనాల శివ బీజేపీ పార్టీ కి రాజీనామా చేసి సుమారు 150 మందితో కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఇందిరమ్మ రాజ్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్రంప్రభుత్వవిప్ఆది.శ్రీనివాస్,నాయకత్వంలో,వేములవాడపట్టణంఅన్నిరంగాల్లోఅభివృద్ధిచెందిందనితెలిపారు.

## ముగిసిన నాచుపల్లి గ్రామ క్రికెట్ టోర్నమెంట్

**కొడిమ్యాల,జనవరి 17,(ప్రజాజ్యోతి):**
మండలం నాచుపల్లి గ్రామంలో రెండు రోజులుగా నిర్వహించిన క్రికెట్ పోటీలు ఆదివారం ముగిశాయి.గ్రామ క్రికెట్ టోర్నమెంట్ లో భాగంగా సర్పంచ్ బొడ్డెల్లి నాగమణి ఆధ్వర్యంలో నిర్వహించిన పోటీల్లో విజేతగా నిలిచిన



పెద్దమ్మ ముదిరాజ్ పడమటి వాడ క్రికెట్ జట్టుకు బొడ్డెల్లి అజయ్ రూ.5వేల రూపాయల ప్రైజ్ మనీ అందించగా,రన్నర్ గా నిలిచిన దుర్గాప్రసాద్ టీంకు బొడ్డెల్లి భరత్,బొడ్డెల్లి అంజయ్య షీల్డ్ ను బహుకరించారు.ఈ కార్యక్రమంలో పలువురు యువకులు పాల్గొన్నారు.

## పెంపుడు కుక్కకు 'నిలువెత్తు బంగారం'

**-శ్రీమాత డెవలపర్స్ చైర్మన్ వినూత్న మొక్కు**

**పెద్దపల్లి జిల్లాప్రతినిధి,జనవరి 18:(ప్రజాజ్యోతి):**
జంతువుల పట్ల మానవత్వాన్ని చాటుకుంటూ,తన పెంపుడు కుక్కను కుటుంబ సభ్యుడిలా భావించే శ్రీమాత డెవలపర్స్ ప్రైవేట్ లిమిటెడ్ చైర్మన్ కాసర్ల రాజు ఒక అరుదైన మొక్కును తీర్చుకున్నారు.తన పెంపుడు కుక్క భైరవ గత నెలలో తీవ్ర అనారోగ్యానికి గురై,ఆహారం తీసుకోలేక అస్వస్థతకు లోనైన సమయంలో,ఆయన సమ్మక్క-సారక్క వన దేవతలను వేడుకున్నారు.కుక్క ఆరోగ్యం కుదుటపడితే జాతర సమయంలో దాని బరువుకు సమానమైన నిలువెత్తు బంగారం(బెల్లం) సమర్పిస్తానని మొక్కుకున్నారు.మొక్కుకున్న కొద్ది రోజుల్లోనే భైరవ కోలుకోవడంతో,ఆదివారం పెద్దపల్లి పట్టణంలో కాసర్ల రాజు తన మొక్కును నెరవేర్చుకున్నారు.కుక్క నిలువెత్తు బరువుకు సమానమైన బెల్లాన్ని తూచి దేవతలకు సమర్పించి కృతజ్ఞత చాటుకున్నారు.ఒక మూగజీవి పట్ల ఆయన చూపిన ఈ ప్రేమను చూసి పలువురు ప్రశంసలు కురిపిస్తున్నారు.ఈ కార్యక్రమంలో శ్రీ మాత డెవలపర్స్ ప్రైవేట్ లిమిటెడ్ సిఎంఓ కోట మల్లేష్,ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్లు,డైరెక్టర్లు బొడ్డు సుమన్,బొడ్డుపల్లి రవి,బండ రాజయ్య,కొమరిశెట్టి శ్రీనివాస్,ఒరుగంటి శ్రీధర్,సురేష్,రమేష్ తదితరులు పాల్గొన్నారు.



## సూర్య దేవాలయం కమిటీ వారిచే ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గానికి సన్మానం

**జగిత్యాల టౌన్,జనవరి 19, ప్రజాజ్యోతి:**
జగిత్యాల పట్టణములో ని చింతకుంట సమీపంలో కొలువై ఉన్నశ్రీ సూర్య ధన్వంతరి సహిత ధనలక్ష్మి దేవాలయము లో 2026 జనవరి 18 ఆదివారం రోజునధన్వంతరి దేవాలయ కమిటి ఆధ్వర్యములో జగిత్యాల ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గానికి కమిటి తరుపున సన్మానం చేశారు. తదుపరి ఆలయము లో పల్లకి సేవను నిర్వహించారు.ఈకార్యక్రమములో ఫౌండర చైర్మన్ వల్లగట్ట రాజన్న, మేనేజింగ్ ట్రస్ట్ గట్టు రాజేందర్,అధ్యక్షులు ముత్యాల రామ లింగారెడ్డి,వర్కింగ్ ప్రెసిడెంట్ వొడ్నాల శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి వల్ల గట్ట శంకర్, సహాయ కార్యదర్శి భారతాల రాజసాగర్, ధర్మకర్తలు, పెద్ది శ్రీనివాస్, భారతాల గీత,గుండ శ్రీనివాస్,పూర్ణచందర్ ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గం అధ్యక్షులు ఎల్లాల రాజేందర్ రెడ్డిఉపాధ్యక్షులు బద్దెనపెల్లి మల్లేషంశనిగరపు శ్రీనివాస్ ప్రధాన కార్యదర్శి కందుకూరి శశిధర్కోశాధికారి బోయిన పెల్లి శ్రీధర్ రావు



సంయుక్త కార్యదర్శి బద్దం నారాయణ రెడ్డి గాజుల మహేష్ఆర్గనైజింగ్ కార్యదర్శి కడార్ల రంజిత్ కుమార్, కార్యవర్గ సభ్యులు నీరటి గంగాధర్కల్లెడ హరీష్ ఎల్ల క్రాంతికుమార్సామ మహేష్ వాసం రఘు ,కటారి సంతోష్ దిండిగాల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## అక్క పెల్లి బుగ్గ రామలింగేశ్వర జాతర ఘనంగా జరిగాయి

**ఎస్పీ మహేష్ బిగతేఆలయాన్ని సందర్శించారు**

**ఎల్లారెడ్డిపేట జనవరి 18 (ప్రజా జ్యోతి):**
ఎల్లారెడ్డిపేట మండలంలోని అక్క పెల్లి బుగ్గ రామలింగేశ్వర మాఘఅమావాస్య జాతర వైభవంగా జరిగింది భక్తులు వివిధ గ్రామాల నుంచి రామలింగేశ్వరుని సందర్శించుకున్నారు అనంతరము ఆ బుగ్గ నుంచి వచ్చే నీటిని రైతులు తీసుకువెళ్తారు పంట పొలాల్లో చల్లుకోవడం ద్వారా క్రిమి కీటక నాచని ఉండదని రైతుల నమ్మకం వివిధ రాజకీయ నాయకులు తో పాటు రాజన్న సిరిసిల్ల జిల్లా పోలీస్ సూపరిండెంట్ మహేష్ బిగితే సందర్శించి ప్రత్యేక పూజలు చేశారు ఎల్లారెడ్డిపేట సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ గౌడ్ ఎస్సై రాహుల్ రెడ్డి బందోబస్తు నిర్వహించారు.గ్రామ సర్పంచ్ పాలకవర్గం భక్తులు తదితరులు



పాల్గొన్నారు.

## ప్రజల ఆశీస్సులతో కార్పొరేటర్ ఎన్నికల్లో పోటీ చేస్తున్నా

**-ఆశీర్వదించండి అభివృద్ధి చేస్తా-ముంజ శ్రీకాంత్ గౌడ్**

**తిమ్మాపూర్ జనవరి 18 ( ప్రజాజ్యోతి ):**
కరీంనగర్ కార్పొరేషన్ అలుగునూర్ 8 వ డివిజన్ ప్రజల ఆశీస్సులతో కార్పొరేటర్ ఎన్నికల్లో పోటీ చేస్తున్నానని మీ అందరి ఆశీర్వాదం నాపై ఉండాలని ముంజ శ్రీకాంత్ గౌడ్ అన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. రానున్న మునిసిపల్ ఎన్నికల్లో తనను గెలిపించాలని కోరారు.డివిజన్ అభివృద్ధి కోసం ఆదివారం మేనిఫెస్టో రిలీజ్ చేశారు.అలుగునూర్ డివిజన్ పరిధిలోని ఆడబిడ్డ జన్మిస్తే రూ.10,116 డిపాజిట్,చౌరస్తా వద్ద ప్రయాణికులు, డివిజన్ ప్రజల సౌకర్యార్థం సులబ్ కాంప్లెక్స్ నిర్మిస్తాను. డివిజన్లో ఎవరు మరణించిన దహన సంస్కారాల ఖర్చుల కోసం రూ.5,000 వేలు, అలాగే స్మశాన వాటిక నిర్మాణం, డివిజన్ పరిధిలోని ఇంట్లో ఎవరైనా మరణిస్తే ఇల్లు వదిలిపెట్టిన వారికి



తాత్కాలికంగా ఉండడానికి డివిజన్ పరిధిలోని బిల్డింగ్ నిర్మిస్తాను. ఇల్లు లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరుకు శక్తివంచన లేకుండా కృషి చేస్తాను. అలాగే నిరుపేదలకు వైద్యం అందించేందుకు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సబ్ సెంటర్ మంజూరుకు కృషి చేస్తాను. ముఖ్యంగా డ్రైనేజ్ సమస్య పరిష్కరిస్తాను.అభివృద్ధి దిశగా ప్రణాళిక పాఠశాల విద్యార్థులకు ప్రత్యేక సహాయం గ్రామంలో ఎలక్ట్రికల్ లైట్లు చీకటి రహిత సమస్యలు, గ్రంథాలయం ఏర్పాటు వంటి 8 హామీలతో కూడిన ఎన్నికల మేనిఫెస్టో విడుదల చేశారు.పక్షపాతం లేకుండా పారదర్శక పాలన ప్రజలకు ప్రతి క్షణం అందుబాటులో ఉంటాను 8 వ డివిజన్ ప్రజల సహకారం తమకు తప్పకుండా ఉంటుందని వారు ఆశాభావం వ్యక్తం చేశారు.

## మన్నెంపల్లిలో స్వచ్ఛ భారత్ కార్యక్రమం

**తిమ్మాపూర్ జనవరి 18 ( ప్రజాజ్యోతి ):**
కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం మన్నెంపల్లి,మల్లాపూర్ గ్రామాలలో వారంరోజుల ఎన్ ఎస్ ఎస్ క్యాంప్.రెండవ రోజు మన్నెంపల్లి గ్రామ సర్పంచ్ మండల సర్పంచ్ ల ఫోరం అధ్యక్షులు పొన్నం సునిత అనిల్ గౌడ్ ,ఉప సర్పంచ్ బూడిద కిషోర్,వార్డ్ మెంబర్లు, పంచాయతీ



కార్యదర్శి, గ్రామ పెద్దలు, యువకులు వాగేశ్వరి డిగ్రీ కళాశాల వైస్ ప్రిన్సిపాల్, ఎన్ ఎస్ ఎస్ కో ఆర్డినేటర్ చెన్నమల్ల చైతన్య , అధ్యాపకులు సత్యనారాయణ,విద్యార్థులు, తదితరులు స్వచ్ఛ భారత్ కార్యక్రమం లొ పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో భాగంగా గ్రామ సర్పంచ్ సూచన మేరకు పాఠశాల ఆవరణలో బస్టాండ్, అలాగే వివిధ స్థలల లో చెత్తను తీసి పరిసరాలు శుభ్రం చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా వచ్చిన అతిథులు డా, కొత్తిరెడ్డి మల్లారెడ్డి గారు హుజురాబాద్ డిగ్రీ కళాశాల ఇన్చార్జి, రైన్ డ్యాన్స్ అకాడమీ ఇన్చార్జి కృష్ణ సరళ ,ఫోక్ సింగర్ బుర్ర సతీష్ గౌడ్ ,మీరా రాష్ట్రపతి అవార్డు గ్రహీత చుక్క శ్రీనివాస్,పొలిటికల్ సైన్స్ అధ్యాపకులు సత్యనారాయణ గారు, ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి విలువయిన సలహాలు సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వాగేశ్వరి డిగ్రీ కళాశాల వైస్ ప్రిన్సిపాల్, ఎన్ ఎస్ ఎస్ కో ఆర్డినేటర్ చెన్నమల్ల చైతన్య , ఎన్ ఎస్ ఎస్ వాలంటీర్లు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# మున్సిపల్ ఎన్నికల్లో గౌడలకు నాలుగు సీట్లు కేటాయించాలి

## పెద్దపల్లి గౌడ జేఏసీ డిమాండ్




**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి,,జనవరి 18:(ప్రజా జ్యోతి):** రానున్న మున్సిపల్ ఎన్నికల్లో గౌడ సామాజిక వర్గానికి రాజకీయంగా సముచిత స్థానం కల్పించాలని పెద్దపల్లి నియోజకవర్గ గౌడ సంఘాల జేఏసీ నాయకులు డిమాండ్ చేశారు.ఆదివారం పెద్దపల్లి ప్రెస్ క్లబ్‌లో గౌడ సంఘం జేఏసీ నియోజకవర్గ అధ్యక్షులు బాలసాని వెంకటేశం అధ్యక్షతన ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో గౌడ సంఘాల జేఏసీ నాయకులు బొబ్బిలి రాజమౌళి గౌడ్,పడాల కొమరయ్య గౌడ్,బాలసాని వెంకటేష్ గౌడ్,పడాల సతీష్ గౌడ్ మాట్లాడుతూ పెద్దపల్లి మున్సిపాలిటీలో తమ సామాజిక వర్గానికి 5 వేల నుండి 10 వేల వరకు ఓటు బ్యాంకు ఉన్నప్పటికీ,రాజకీయ పార్టీలు తమను కేవలం ఓటు బ్యాంకుగా మరియు జెండాలు మోసే కార్యకర్తలుగా మాత్రమే వాడుకుంటున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.గత మున్సిపల్ ఎన్నికల్లో ఒక్క గౌడ అభ్యర్థికి కూడా కౌన్సిలర్‌గా పోటీ చేసే అవకాశం ఇవ్వకపోవడం శోచనీయమని,ఈ వివక్షను ఇకపై భరించే ప్రసక్తే లేదని వారు స్పష్టం చేశారు.పెద్దపల్లి మున్సిపాలిటీలోని 36 వార్డులలో కనీసం 3 నుండి 4 వార్డులను గౌడ సామాజిక వర్గానికి కేటాయించాలని కాంగ్రెస్,బీఆర్ఎస్,బీజేపీ సహా అన్ని రాజకీయ పార్టీలను వారు డిమాండ్ చేశారు.ఏ పార్టీ అయితే తమ సామాజిక వర్గానికి ప్రాధాన్యతనిచ్చి టికెట్లు కేటాయిస్తుందో,ఆ పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం తమ సంఘం శ్రేణులన్నీ ఏకతాటిపై నిలిచి సంపూర్ణంగా మద్దతు తెలుపుతాయని ప్రకటించారు.గతంలో బాలసాని సురేష్ గౌడ్ వంటి నాయకులను భారీ మెజారిటీతో గెలిపించుకున్న చరిత్ర తమకు ఉందని గుర్తు చేస్తూ,రాజకీయ పార్టీలు తమ చిన్నచూపును వీడాలని కోరారు.ఒకవేళ తమ డిమాండ్లను నిర్లక్ష్యం చేస్తే,రాబోయే ఎన్నికల్లో గౌడల ఐక్యతను మరియు తమ సత్తా ఏంటో రాజకీయ పార్టీలకు రుచి చూపిస్తామని ఈ సందర్భంగా జేఏసీ నాయకులు హెచ్చరించారు.ఈ సమావేశంలో గుర్రం సదానందం గౌడ్,బండారి సునీల్ గౌడ్,బండారి సుమన్ గౌడ్,బండి నరేందర్ గౌడ్,అడ్డిగుంట శ్రీనివాస్ గౌడ్,సతీష్ గౌడ్,వెంకటేష్ గౌడ్,శ్రీనివాస్ గౌడ్ తదితులు పాల్గొన్నారు.

# బిజేపీ మునిసిపల్ ఎన్నికల ఇంచార్జిగా ఎర్రం మహేష్



**వేములవాడ, జనవరి, 18: ప్రజాజ్యోతి:** వేములవాడ అర్బన్ మండలం అనుపురం గ్రామంకు చెందిన ఎర్రం. మహేష్ మునిసిపల్ ఎన్నికలు సందర్బంగా హుజురా బాద్ మునిసిపల్ బిజేపీ ఎన్నికల ఇంచార్జి గా రాష్ట్ర బీజేపీ అధిష్టానం నియమించారు ఎర్రం మహేష్ సూదీర్ఘ రాజకీయ ప్రస్థానంలో అంచెలఅంచెలు గా ఏదిగారు.మొదట వేములవాడ ఎమ్మెల్యేచెన్నమనేని.రాజేశ్వర్రావు శిష్యుడుగా ఆయనకు కుడి భుజంగా వెందిలారు.తరువాత చెన్నమనేని.రమేశ్బాబుతోడుగా టీడీపీపార్టీలోఅనేకపదవులుచేపట్టాడు . తెలంగాణ ఉద్యమం లో వేములవాడ నుండి ప్రముఖ పాత్రపోషించాడు.వేములవాడ ఎమ్మెల్యేతోపోసాగక బీజేపీ లో చేరిరాష్ట్రకార్యవర్గసభ్యులుగా కొనసాగుతున్నారు. రాజకీయ అనువభవం,మంచి వాగ్దాటిచూసిబీజేపీరాష్ట్రనాయకత్వంనమ్మకంతోబరువైనబాధ్యత ఇచ్చారు.

# క్రీడలతో క్రీడాకారుల మధ్య స్నేహ సంబంధాలు మెరుగు

## మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు ఇప్ప శ్రీనివాసరెడ్డి



**చొప్పదండి, జనవరి 18 (ప్రజా జ్యోతి):** క్రీడల వల్ల ఓటమి, గెలుపులతో సంబంధం లేకుండా క్రీడాకారుల మధ్య స్నేహ సంబంధాలు మెరుగవుతాయని చొప్పదండి మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు ఇప్ప శ్రీనివాసరెడ్డి అన్నారు.మండలంలోని కాట్నపల్లి గ్రామంలో ఆదివారం నిర్వహించిన ఉమ్మడి జిల్లా వాలీబాల్ పోటీలను గ్రామ సర్పంచి గన్ను శ్రీనివాస్ రెడ్డి గారితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ క్రీడలు శారీరకంగా దృఢంగా ఉంచడంతో పాటు మానసిక ఆనందాన్ని కలిగిస్తాయన్నారు. పోటీలో పాల్గొన్న అన్ని జట్లకు శుభాకాంక్షలు తెలిపి, నిర్వాహకులకు ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో కోనేరుపల్లె, సాంబయ్యపల్లె సర్పంచులు కాసు వేణుగోపాల్ రాజు, మాచర్ల రమాదేవి జగన్, కాట్నపల్లి ఉప సర్పంచ్ గన్ను నరేందర్ రెడ్డి, మార్కెట్ డైరెక్టర్ చుప్ప శ్రీనివాస్, మాజీ ఎంపిటిసి గాజంగి రాములు, కట్టెకోల లక్ష్మణ్, రామగిరి శ్రీనివాస్, గన్ను నర్సింహారెడ్డి, వార్డు సభ్యులు దుర్గం శేఖర్, లింగంపల్లి శంకర్, బండారి దేవేందర్, కట్టెకోల కార్తీక్, గ్రామ పెద్దలు, యువకులు, తదితరులు పాల్గొన్నారు.

# యువజన కాంగ్రెస్ విస్తృత స్థాయి సమావేశం




**కరీంనగర్ టౌన్, జనవరి, 18( ప్రజాజ్యోతి):** కరీంనగర్ జిల్లా, కరీంనగర్ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు కృపాసాగర్ ఆధ్వర్యంలో ఆదివారం కరీంనగర్‌లో విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి రాష్ట్ర యువజన కాంగ్రెస్ కో-ఇన్‌చార్జ్ రోష్ని జైస్వాల్, రాష్ట్ర అధ్యక్షుడు జక్కిడి శివచరణ్ రెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, జిల్లా ఆర్టీఏ సభ్యుడు పడాల రాహుల్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ డివిజన్ యువజన కాంగ్రెస్ అధ్యక్షులను నియమించారు. రానున్న మున్సిపల్ ఎన్నికల్లో యువజన కాంగ్రెస్ పోషించాల్సిన పాత్ర, ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధిని ప్రజల్లోకి తీసుకెళ్లడం, ఓటు చోరీ, జాతీయ ఉపాధి హామీ పథకంలో మార్పులపై బీజేపీ చేస్తున్న కుట్రలను ప్రజలకు వివరించాలని నాయకులు పిలుపునిచ్చారు. అలాగే విత్ ఐవైసీ యాప్‌పై నాయకులకు దిశానిర్దేశం చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా యువజన కాంగ్రెస్ ఇన్‌చార్జ్ కొమ్ము జోహార్, రాష్ట్ర కార్యదర్శి శ్యామ్ సుందర్, జిల్లా అధ్యక్షుడు ముత్యం శంకర్‌తో పాటు జిల్లా, నియోజకవర్గం, మండల స్థాయి యువజన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# త్వరలో పురుషులకు ఉచిత బస్సు ప్రయాణం

## దివ్యాంగులకు పూర్తిస్థాయి సౌకర్యంపై ప్రభుత్వ ఆలోచన




**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి,, జనవరి 18 (ప్రజాజ్యోతి):** తెలుగు రాష్ట్రాల్లో మహిళలకు ఇప్పటికే అమలులో ఉన్న ఆర్టీసీ ఉచిత బస్సు ప్రయాణ సదుపాయం విజయవంతంగా కొనసాగుతున్న నేపథ్యంలో, పురుషులకు కూడా ఈ తరహా సౌకర్యాన్ని విస్తరించే దిశగా ప్రభుత్వాలు అడుగులు వేస్తున్నాయి. అందరికీ కాకపోయినా, ప్రత్యేకంగా దివ్యాంగులైన పురుషులకు పూర్తి స్థాయిలో ఉచిత బస్సు ప్రయాణం కల్పించేందుకు సన్నాహాలు జరుగుతున్నాయి.తెలంగాణలో 'మహాలక్ష్మి', ఆంధ్రప్రదేశ్‌లో 'స్త్రీ శక్తి' పథకాల ద్వారా మహిళలు ఉచితంగా ప్రయాణిస్తున్న విషయం తెలిసిందే. ఇదే తరహాలో దివ్యాంగులైన పురుషులకు ప్రస్తుతం ఉన్న 50 శాతం బస్సు ఛార్జీల రాయితీని పూర్తిగా రద్దు చేసి, 100 శాతం ఉచిత ప్రయాణం కల్పించాలన్న ప్రతిపాదనపై ఇరు రాష్ట్ర ప్రభుత్వాలు కసరత్తు చేస్తున్నాయి.ఈ పథకం అమలుతో రాష్ట్రాల్లో ఉన్న దివ్యాంగుల సంఖ్య, ప్రభుత్వంపై పడే ఆర్థిక భారం తదితర అంశాలపై అధికారులు ఇప్పటికే సమగ్ర నివేదికను సిద్ధం చేస్తున్నట్లు సమాచారం. ముఖ్యంగా సామాజిక న్యాయం, సమానత్వం దిశగా ఇది కీలక అడుగుగా భావిస్తున్నారు.తెలంగాణలో అమలుకు సన్నాహాలుదివ్యాంగులకు ఉచిత బస్సు ప్రయాణంపై రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌తో చర్చించినట్లు మంత్రి అడ్లూరి లక్ష్మణ్ వెల్లడించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నుంచి గ్రీన్ సిగ్నల్ లభించిన వెంటనే, తెలంగాణ వ్యాప్తంగా దివ్యాంగులైన పురుషులకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం అమలులోకి రానుందని ఆయన తెలిపారు.

# మున్సిపల్ ఎన్నికల్లో అన్ని స్థానాల్లో బీఎస్పీ పోటీ

## -జిల్లా అధ్యక్షుడు రాజనర్సయ్య

**పెద్దపల్లి జిల్లాప్రతినిధి ,జనవరి 18:(ప్రజాజ్యోతి):** తెలంగాణ రాష్ట్రంలో త్వరలో జరగనున్న కార్పొరేషన్ మరియు మున్సిపాలిటీ ఎన్నికల్లో బహుజన్ సమాజ్ పార్టీ అభ్యర్థులు అన్ని స్థానాల్లో పోటీ చేయనున్నట్లు బీఎస్పీ పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడు ఇరుకుల్ల రాజనర్సయ్య వెల్లడించారు.ఆదివారం జిల్లా కేంద్రంలో నిర్వహించిన పార్టీ సమావేశంలో జిల్లా అధ్యక్షుడు రాజనర్సయ్య మాట్లాడుతూ పెద్దపల్లి జిల్లాలోని రామగుండం కార్పొరేషన్ సహా మంథని,పెద్దపల్లి,సుల్తానాబాద్ మున్సిపాలిటీల్లోని అన్ని కార్పొరేటర్, కౌన్సిలర్ స్థానాలకు బీఎస్పీ అభ్యర్థులను రంగంలోకి దించుతున్నట్లు ప్రకటించారు. ఎన్నికల ముందు ప్రజలకు ఆచరణ సాధ్యం కాని హామీలు ఇచ్చి,అధికారంలోకి వచ్చిన తర్వాత కాంగ్రెస్,బీజేపీ,బీఆర్ఎస్ పార్టీలు ప్రజలను వంచించాయని ఆయన విమర్శించారు.కాంగ్రెస్ పార్టీ బీసీలను దారుణంగా మోసం చేసిందని దుయ్యబట్టారు.ఈ అగ్రకుల పార్టీలకు రానున్న ఎన్నికల్లో ప్రజలు ఓటు ద్వారా బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు.పార్టీకోసం కష్టపడి పనిచేసే నాయకులకు,కార్యకర్తలకు ఎన్నికల్లో సముచిత స్థానం కల్పిస్తామని రాజనర్సయ్య పేర్కొన్నారు.సామాజిక న్యాయం బీఎస్పీతోనే సాధ్యమని,ప్రజలు ఏనుగు గుర్తుపై ఓటు వేసి తమ అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఇంచార్జ్ పేగ నరేష్,జిల్లా ఉపాధ్యక్షుడు నర్ల గోపాల్ యాదవ్,రామగుండం నియోజకవర్గ ఇంచార్జ్ జింక ఉదయ్,పెద్దపల్లి నియోజకవర్గ అధ్యక్షుడు బోంకురి దుర్గయ్య,ప్రధాన కార్యదర్శి సాతురి అనిల్,పట్టణ అధ్యక్షురాలు రామిళ్ల శారద,సీనియర్ నాయకురాలు కడావేర్ల వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



# రాష్ట్రస్థాయి ఫుట్ బాల్ టీమ్ కు అశ్విత ఎంపిక



ధర్మారం,జనవరి18(ప్రజా జ్యోతి న్యూస్):. ధర్మారం మండలంలోని ఆదర్శ పాఠశాలలో ఇంటర్ సెకండియర్ చదువుతున్న కమ్మర్ ఖాన్ పేట గ్రామానికి చెందిన గుజ్జేటి అశ్విత అండర్ 19విభాగంలో సంగారెడ్డి జిల్లాలో జరిగిన రాష్ట్రస్థాయి ఫుట్ బాల్ క్రీడలలో అద్భుత ప్రతిభ కనబరిచింది.మణిపూర్ లో జనవరి 21నుండి జరిగే జాతీయ క్రీడలకి రాష్ట్ర ఫుట్ బాల్ టీంకి ఎంపిక అయినది. అశ్విత నిరుపేద కుటుంబానికి చెందినది. అయినప్పటికీ క్రీడలపై ఉన్న అపారమైన ఆసక్తి,పట్టుదలతో ఉన్నత స్థాయికి చేరుకుంది.జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొనేందుకు అవసరమైన ఖర్చులు భరించడం కుటుంబానికి భారంగా కావడంతో,అశ్వితకు ఆర్థిక సహాయం అందించి ఆమె ప్రతిభను ప్రోత్సహించాలని దాతలను ఆమె తల్లిదండ్రులు కోరుతున్నారు.

# బాల సాహిత్యంలో యువ రచయిత

### "బాల చెలిమి" పత్రికలో లో సింగారం యువకుడు శ్రీ వివేక్



ఎల్లారెడ్డిపేట జనవరి 18 (ప్రజా జ్యోతి): ఎల్లారెడ్డిపేట మండలంలోని సింగారం గ్రామానికి చెందిన యువకుడు వాసరవేణిశ్రీ వివేక్ రచించిన బాల్య సాహిత్య కథ "విజేత చిత్రకారుడు "జాతీయస్థాయి కథల పోటీలలో ఎంపికై ప్రముఖ బాలసాహిత్య పత్రికలో "బాల చెలిమి "లో ప్రచురితమైంది .ఈ సందర్భంగా వివేక్ కు ప్రశంసా పత్రాన్ని అందజేశారు. వివేక్ సింగారం గ్రామానికి చెందిన ప్రముఖ బాలసాహిత్య రచయిత వాసర వేణి పరిశరాములు కుమారుడు ప్రస్తుతం ఆయన బాసర ట్రిబుల్ ఐటీ లో ఇంజనీరింగ్ తృతీయ సంవత్సరం చదువుతున్నాడు .చిన్ననాటి నుంచి రచనల పట్ల చిత్రకళ పట్ల ఆసక్తి కనపరిచిన వివేక్ తన ప్రతిభ ను నిరంతరం మెరుగుపరుచుకుంటూ ముందుకు సాగుతున్నారు. ఇప్పటివరకు వివేక్ రాసిన 50 కి పైగా కథలు 45 కవితలు 100కు పైగా చిత్రాలను వివిధ పత్రికల్లో ప్రచురితమయ్యాయి. ఆయన సాహిత్య కళా ప్రతిభకు లభించిన జాతీయ స్థాయి గుర్తింపుకు సింగారానికే గర్వకారణంగా నిలిచింది. ఈ సందర్భంగా రచయితలు జలపాల శంకరయ్య దుంపేట రమేష్ ,ధనరాజు, నీలకంఠ తదితరులు వివేక్ ను అభినందిస్తూ భవిష్యత్తులో మరింత ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు.

# బీజేపీ ముఖ్య కార్యకర్తల సమావేశం

వేములవాడ, జనవరి, 18: ప్రజాజ్యోతి:

వేములవాడ పట్టణ బిజెపి శాఖ ఆధ్వర్యంలోముఖ్య కార్యకర్తల సమావేశం.స్థానిక పద్మశాలి సంఘంలో పట్టణఅధ్యకులు రాపెల్లి శ్రీధర్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశం లో ముఖ్య అతిథిగాహాజరైనప్రతాప.రామకృష్ణ మాట్లాడుతూఎన్నికలురాగానే కాంగ్రెస్ పార్టీ వారికి శిలపలకలు ప్రారంభోత్ అలవాటుగా మారింది అనిఅన్నారు.గుడిపనులుతలుపులుమూసిఅంతర్గతంగాపనులువిమినిధు లుఉన్నాయనితవ్వకాలుచేస్తున్నారాఅనిమండిపడ్డారు.రోడ్డువెడల్పుఅనిఇ ంఢ్లకూలగొట్టి10నెలలుకావస్తున్నఎందుకు,పనులునత్తనడకసాగుతునా ్నయి.అనిఅన్నారు.రానున్నమున్సిపల్ఎన్నికల్లోమీకుప్రజలుతగినబుద్ధిచె ప్పందుకుసిద్ధంగా ఉన్నారని అన్నారు... మరో ముఖ్య అతిధి చెన్నమనేని వికాస్, మాట్లాడుతూకాంగ్రెస్ ప్ర భుత్వం కపటనాటకం ప్రజలకు అర్థమైందనిఅన్నారు... దేశంధర్మరక్షణధ్యేయంగా ప్రజలు రాజన్నక్షేత్రంలోమున్సిపల్,జెండా ఎగరవేసెందుకుసిద్ధంగాఉన్నారని అన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎస్సీ మోర్చా ప్రధానకార్యదర్శి కుమ్మరి శంకర్,జిల్లాప్రధానకార్యదర్శి,సిరికొండ. శ్రీనివాస్, ఉపాధ్యక్షులు, బండ.మల్లేశం,,ఒ౩ మోర్చా జిల్లా అధ్యక్షులు సశీటి.మహేష్, సశీటి. అంజిబాబు, కృష్ణస్వామి, గోపు. బాలరాజు,రేగులరాజ్ కుమార్, రేగుల.సంతోష్ బాబు, గడ్డమీద. శీను,వివేక్,మహంకాళి.శ్రీనుముఖ్య నాయకులు పట్టణ కమిటీ సభ్యులు కార్యకర్తలునాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.




# కరీంనగర్ సిటీ యూత్ కాంగ్రెస్ నూతన కార్యవర్గం

కరీంనగర్ టౌన్, జనవరి 18( ప్రజాజ్యోతి):



కరీంనగర్ సిటీ యూత్ కాంగ్రెస్ నూతన కార్యవర్గాన్ని సిటీ అధ్యక్షులు ఉప్పరి విశాల్ అధికారికంగా ప్రకటించారు. ఈ సందర్భంగా పట్టణంలోని వివిధ డివిజన్లకు యూత్ కాంగ్రెస్ డివిజన్ అధ్యక్షులను నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.నూతనంగా నియమితులైన డివిజన్ అధ్యక్షులకు నియామక పత్రాలను తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షులు జక్కిడి శివచరణ్ అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ముత్యం శంకర్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, జిల్లా ఆర్‌టీవీ సభ్యుడు పడాల రాహుల్, అసెంబ్లీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పంజాల కృపాసాగర్ తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ, యువతలో కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలను బలోపేతం చేయడంతో పాటు ప్రజాసమస్యల పరిష్కారంలో యూత్ కాంగ్రెస్ కీలక పాత్ర పోషించాలని పిలుపునిచ్చారు. నూతన బాధ్యతలు చేపట్టిన నాయకులు పార్టీ బలోపేతానికి కృషి చేస్తారని విశ్వాసం వ్యక్తం చేశారు.

# మామిడిపల్లిలో మాఘ అమావాస్య సందర్భంగా సీతారామచంద్ర స్వామి జాతర

### స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన ప్రభుత్వ విప్

కోనరావుపేట: జనవరి.18(ప్రజా జ్యోతి) :



కోనరావుపేట మండలం మామిడిపల్లి గ్రామంలో మాఘ అమావాస్య సందర్భంగా ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, సీతారామచంద్ర స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించరూ ఈ సందర్భంగా స్వామి వారి దర్శనం కోసం వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా రాష్ట్ర ప్రభుత్వం పక్షాన ఏర్పాటు చేశారువేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారి అనుబంధ ఆలయంగా సీత రామ చంద్ర స్వామి ఆలయం ఆలయ అధికారులు జిల్లా యంత్రాంగం అన్ని శాఖల సమన్వయంతో అన్ని ఏర్పాట్లు చేశారు.భక్తులకు శీఘ్ర దర్శనం కలిగేలా మెరుగైన సౌకర్యాలు కల్పించారు మన సనాతన ధర్మాన్ని సంస్కృతి సంప్రదాయాలు కాపాడుతూ ముందుకు సాగాలనీస్వామి వారి ఆశీస్సులతో ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలనీ అన్నారు.గతంలో కాలినడకన ఎడ్ల బండి మిద వచ్చేవారని.ఇప్పుడు వేలాది మంది భక్తులు స్వామి వారి సన్నిధికి వస్తున్నారని తెలిపారు వారి వెంట కొనరావుపేట మార్కెట్ కమిటీ చైర్మన్ కచ్చకాయల ఎల్లయ్య,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఫిరోజ్ పాషా, కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు కేతిరెడ్డి జగన్మోహన్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు చేపూరి గంగాధర్ గుప్తా సర్పంచ్ లక్ష్మారెడ్డి మాజీ జెడ్పిటిసి గొట్టె రుక్మిణి అధికారులు పాల్గొన్నారు.

# సీపీఐ శతాబ్ది ఉత్సవాల సభకు భారీగా తరలిన సీపీఐ శ్రేణులు

కరీంనగర్ టౌన్, జనవరి 18( ప్రజాజ్యోతి):




ఖమ్మం నగరంలో జరిగిన భారత కమ్యూనిస్టు పార్టీ (సీపీఐ) శతాబ్ది ఉత్సవాల ముగింపు బహిరంగ సభకు కరీంనగర్ జిల్లా నుంచి సీపీఐ నాయకులు, కార్యకర్తలు, ప్రజా సంఘాల శ్రేణులు భారీగా తరలివెళ్లారని సీపీఐ కరీంనగర్ జిల్లా కార్యదర్శి పంజాల శ్రీనివాస్ తెలిపారు.ఆదివారం ఖమ్మంలోని ఎస్ఆర్ అండ్ బీజీఎన్ఆర్ మైదానంలో జరిగిన ఈ సభకు సీపీఐ జాతీయ ప్రధాన కార్యదర్శి డి.రాజా, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రి తుమ్మల నాగేశ్వరరావుతో పాటు పలు దేశాల కమ్యూనిస్టు పార్టీ ప్రతినిధులు హాజరయ్యారు. లక్షలాది మంది పాల్గొన్న ఈ సభలో కమ్యూనిస్టు ఉద్యమం వందేళ్ల ప్రస్థానం, సాధించిన విజయాలపై నాయకులు ప్రసంగించారు.రానున్న రోజుల్లో దేశవ్యాప్తంగా, తెలంగాణలో సీపీఐని మరింత బలోపేతం చేయాలని పిలుపునిచ్చినట్లు పంజాల శ్రీనివాస్ తెలిపారు. ఈ సభకు కరీంనగర్ జిల్లా నుంచి సీపీఐ రాష్ట్ర, జిల్లా నాయకులు సహా దాదాపు రెండు వేల మంది కార్యకర్తలు పాల్గొన్నారు.

# సలాంద్రి వాకర్స్ అసోసియేషన్ సభ్యులకు హెల్త్ కార్డులు

### బి.స్వామి,రాజలింగం

ధర్మారం,జనవరి18(ప్రజాజ్యోతి న్యూస్):



ధర్మారం మండలం సలాంద్రి వాకర్ అసోసియేషన్ సభ్యులకు వాకర్స్ ఇంటర్నేషనల్ 2026 అధ్యక్షులు కరీంనగర్ లో జరిగిన సమావేశంలో ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అసోసియేషన్ల సభ్యులందరికీ,కుటుంబ సభ్యులకు హాస్పిటల్ ఖర్చులన్ని మందులతో సహా కొన్ని హాస్పిటల్స్ లలో డిస్కౌంట్ ఇచ్చుటకు ఒప్పించారని తెలియజేశారు.విఐ డిస్ట్రిక్ట్ 304 గవర్న గవర్నర్ అన్నమనేని సుధాకర్ రావు సభ్యులు అందరినీ ఈనెల 25 లోగా దరఖాస్తు చేసుకోవాలని కోరారు.తర్వాత ఒక డిజిటల్ ఐడి అండ్ హెల్త్ కార్డును అందజేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో బోల్లి స్వామి,దేవి రాజలింగు, ద్యాగటి కొమురయ్య,దేవి పోచయ్య,తదితరులు పాల్గొన్నారు.

# యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండి క్రీడలతో ఆరోగ్యవంతమైన జీవితాన్ని ఎంచుకోవాలి

**వీణవంక, జనవరి 18 (ప్రజాజ్యోతి):** యువత చెడు వ్యసనాలకు బానిసలు కాకుండా క్రీడలపై ఆసక్తి పెంచుకోవాలని పలువురు వక్తలు పిలుపునిచ్చారు. మండల కేంద్రంలో నూతనంగా ఎన్నికైన పాలకవర్గం ఆధ్వర్యంలో నిర్వహించిన ఫ్రెండ్లీ క్రికెట్ టోర్నమెంట్ ఈ సందేశాన్ని సమాజానికి బలంగా చాటి చెప్పింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రూరల్ సీఐ లక్ష్మీనారాయణ, వీణవంక ఎస్సై ఆవుల తిరుపతి హాజరై యువతతో కలిసి సరదాగా క్రికెట్ మ్యాచ్ ఆడుతూ క్రీడల ప్రాధాన్యతను తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శారీరక ఆరోగ్యం కోసం క్రీడలు ఎంతో ఉపయోగపడతాయని, మానసిక ఉల్లాసానికి ఆటలు ఎంతో అవసరమని అన్నారు. యువత క్రీడలపై దృష్టి సారిస్తే చెడు అలవాట్లకు దూరంగా ఉండటంతో పాటు స్నేహభావం, క్రమశిక్షణ పెరుగుతాయని పేర్కొన్నారు. గెలుపోటములను స్పోర్టివ్‌గా స్వీకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సర్పంచ్ దాసారపు సరోజనా--రాజేంద్రప్రసాద్, ఉప సర్పంచ్



తాళ్లపల్లి మహేష్ గౌడ్ మాట్లాడుతూ గ్రామంలో క్రీడలపై ఆసక్తి ఉన్న యువతను గుర్తించి ప్రోత్సహిస్తామని, భవిష్యత్తులో కూడా ఇలాంటి క్రీడా కార్యక్రమాలను నిరంతరం నిర్వహిస్తూ యువతను సరైన దిశగా నడిపిస్తామని హామీ ఇచ్చారు. ఈ ఫ్రెండ్లీ క్రికెట్ టోర్నమెంట్ యువతకు ఆరోగ్యవంతమైన జీవనశైలి, క్రీడాస్ఫూర్తి, సామాజిక బాధ్యతపై అవగాహన కల్పించిన కార్యక్రమంగా నిలిచిందని గ్రామస్తులు అభిప్రాయపడ్డారు.

# లేబర్ కోడ్స్, విబిజి రామ్ జీ, విద్యుత్ సవరణ చట్టాన్ని రద్దు చేసేవరకు పోరాడుదాం

## -19న జిల్లా కేంద్రంలో జరిగే ర్యాలీ సభను జయప్రదం చేయండి

**తిమ్మాపూర్ జనవరి 18 ( ప్రజాజ్యోతి ):** నాలుగు లేబర్ కోడ్స్ తెచ్చి కార్మిక వర్గ హక్కుల్ని కాలరాస్తూ, ఉపాధి హామీని నిర్వీర్యం చేస్తూ, విద్యుత్ సవరణ బిల్లు పేరుతో రైతులను ప్రజలను మోసం చేస్తున్న మోడీ ప్రభుత్వం పై సమరశీల పోరాటాల్లో భాగంగా 19న జిల్లా కేంద్రంలో జరిగే నిరసన ర్యాలీ సభను జయప్రదం చేయాలనిబు సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు యు, శ్రీనివాస్,,వ్యాసం జిల్లా ఉపాధ్యక్షులు మాతంగి శంకర్ లు పిలుపునిచ్చారు. సిఐటియు, రైతు సంఘం, వ్యవసాయ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో సాగుతున్న జీపు జాత తిమ్మాపూర్ మండల కేంద్రానికి చేరింది. తిమ్మాపూర్ మండల కేంద్రంలో వ్యకాస జిల్లా ఉపాధ్యక్షులు మాతంగి శంకర్ అధ్యక్షతన సభ జరిగింది. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ,కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల అనుసరిస్తున్న కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలపై కార్మిక వర్గం, రైతాంగం, వ్యవసాయ కార్మికులు ఐక్యంగా రెండుబు రోజులు రెండు జీబు జాతాలు కరీంనగర్లోని 16 మండల కేంద్రాలలో ప్రచార క్యాంపెయిన్ చేపట్టినట్లు తెలిపారు. ప్రజలను సమీకరించి సమరశీల ఉద్యమాలు చేస్తామని అన్నారు. మోడీ విధానాలు మార్చుకోకపోతే ప్రజల నుండి ప్రతిఘటన తప్పదని హెచ్చరించారు. బిజెపి ప్రభుత్వం మూడోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత కార్మిక వర్గం పోరాడి సాధించుకున్న 29 కార్మిక చట్టాలను రద్దుచేసి, నాలుగు లేబర్ కోడ్స్ గా మార్చి, కార్మిక వర్గాన్ని పెట్టుబడుదారులు మరింత దోపిడీ చేసుకోవడానికి అవకాశం ఇచ్చిందని విమర్శించారు. మహాత్మగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని విబి జి రామ్ జీ గా మార్చి పేదల పొట్ట కొట్టడానికి ప్రభుత్వం సిద్ధమైందని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యుత్ సవరణ బిల్లు (2025) ప్రకారం భవిష్యత్తులో విద్యుత్ రంగం ప్రైవేటుపరమై సబ్సిడీలు పోతాయని ప్రజలపై, రైతులపై మరింత భారం పెరగనుందని అన్నారు. విదేశీ, స్వదేశీ కార్పోరేట్ విత్తన సంస్థల ప్రయోజనం కోసమే విత్తన సవరణ



బిల్లు కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిందన్నారు. ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణ, దేశంలో సహజ వనరులన్నీ బడా కార్పొరేట్ పెట్టుబడుదారులకు అప్పనంగా అప్పజెప్తోందని అన్నారు. స్మృతులు ఆదర్శంగా తీసుకొచ్చిన శ్రమశక్తి నీతి ప్రతిపాదనలు, కార్మిక వర్గాన్ని ఆధునిక బానిసలుగా మార్చే విధంగా ఉందన్నారు విధంగా ఉందన్నారు. యజమానుల కోరిన విధంగా పనిచేయాలి తప్ప హక్కులు అడగకూడదని, యజమానులు దయతలసి ఇచ్చిందే తీసుకోవాలని శ్రమశక్తి నీతి సారాంశం అన్నారు. ఈ విధానాలపై కార్మిక, రైతు, వ్యవసాయ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలో 19న జరిగే సభకు ప్రదర్శనకు అధిక సంఖ్యల కార్మికుల కర్షకులు వ్యవసాయ కూలీలు పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి వడ్ల రాజు, రైతు సంఘం జిల్లా నాయకులు జనార్దన్ రెడ్డి, సిఐటియు జిల్లా నాయకులు జి.రాజేశం,ఆశ వర్కర్స్ మండల అధ్యక్షులు నాయిని రజిత,బొర్ర అజిత్,లక్ష్మీ,ఆడిచర్ల రజిత,బరిగెల మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# గుండెపోటుతో సీనియర్ జర్నలిస్టు బాలే శివప్రసాద్ కన్నుమూత

**కాల్వ శ్రీరాంపూర్ జనవరి 18 (ప్రజా జ్యోతి):** కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని ఊసన్న పల్లె గ్రామానికి చెందిన గా బాల శివప్రసాద్ సూర్య దినపత్రికలో మండల విలేకరిగా పనిచేస్తున్నాడు శనివారం సాయంత్రం అస్వస్థకు గురికావడంతో మండల కేంద్రంలోని ఆసుపత్రికి తరలించారు ప్రాథమిక చికిత్స అందించారు. కుటుంబీకులు మెరుగైన వైద్యం కోసం కరీంనగర్ ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చేర్పించారు. చికిత్స పొందుతూ పరిస్థితి విషమించి ఆదివారం రోజున మృతి చెందాడు .



ఎమ్మెల్యే చింతకుంట విజయ రామారావు. తో పాటు. కాంగ్రెస్ పార్టీ. నాయకులుమాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి తో పాటు. టీఆర్ఎస్ పార్టీ నాయకులు. ఆయన పార్థిక దేహానికి. పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి .సంతాపం వెలబుచ్చారు .వీరి వెంట. కాంగ్రెస్ .టీఆర్ఎస్ .పార్టీల. నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# లయన్స్ క్లబ్ రీజియన్ కాన్ఫరెన్స్




**చొప్పదండి, జనవరి 18 ( ప్రజాజ్యోతి):** లయన్స్ ఇంటర్నేషనల్ జిల్లా 320 జి రీజియన్ - 5 ఆధ్వర్యంలో రీజియన్ చైర్మన్ జితేందర్ చొప్పదండిలో ఆదివారం రీజియన్ కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ కాన్ఫరెన్స్ కి ముఖ్య అతిథిగా నేషనల్ జియో స్ట్రాటజిక్ అనలిస్ట్ మామిడి గిరిధర్ హాజరయ్యారు. రీజియన్ లోని 8క్లబ్ ల పనితీరు పరిశీలించి సమీక్ష నిర్వహించారు. వీటిలో అత్యుత్తమ సేవలు అందించిన క్లబ్ లకి ముఖ్య అతిథి గిరిధర్ అవార్డులు అందజేశారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ జిల్లా 320 జి పూర్వ గవర్నర్లు, తదితరులు పాల్గొన్నారు.

# అన్నపూర్ణ ఫౌండేషన్ వారిచే అన్నదానం



**జగిత్యాల టౌన్,జనవరి18, ప్రజాజ్యోతి:** జగిత్యాల పట్టణంలోని వాణి నగర్ ధర్మశాల ఆవరణలో అమావాస్య అన్న ప్రసాద వితరణ చేశారు. ముందుగా అన్నపూర్ణ మాతకు లో ప్రత్యేక పూజలు జరిపి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. తదుపరి అన్నప్రసాద కార్యక్రమాన్ని ప్రారంభించారు ప్రతి నెల అమావాస్య రోజున వచ్చిన బీదవారి వారందరికీ అన్నప్రసాదం అందించడానికి కొంత మంది సభ్యులు ఒక కమిటీగా ఏర్పడి, ప్రతి అమావాస్య రోజున కొంత మందికి అన్న ప్రసాదం ప్రతి నెల అన్నదానాన్ని నిర్వహిస్తున్నారు. దానిలో భాగంగా ఈనెల 2026 జనవరి18 ఆదివారం రోజున అన్నప్రసాదాన్ని ఘనంగా నిర్వహించారు. తదుపరి ఈ అన్న ప్రసాదం ప్యాక్ చేసి బస్టాండ్ తదితర ప్రాంతాల్లో బీదలకు అందచేశారు. ఈ కార్యక్రమంలో అన్న దాన కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఎన్టీఆర్ కు ఘన నివాళి

**ఎండపల్లి,జనవరి18,(ప్రజా జ్యోతి):** తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు,ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు (ఎన్టీఆర్) 30వ వర్ధంతిని పురస్కరించుకుని ఆదివారం మండలంలోని రాజారాంపల్లిలో ఘనంగా నివాళి అర్పించారు, ఈ సందర్భంగా ప్రయాణికులకు, ప్రజలకు స్వీట్స్,పెరుగు డబ్బాలు,పండ్లు పంపిణీ చేశారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ప్రతి పేద వారికి మొదట సంక్షేమ పథకాలు అందించిన ఘనత ఎన్టీ రామారావుకే దక్కుతుంది అతను ప్రజల గుండెల్లో నిలిచిపోయాడని



కొనియాడారు, ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు రాయంచు సదాశివ్ గుప్తా,సముద్రాల రమేష్ గుప్తా మడప సత్యనారాయణ,శివ శ్రీనివాస్ లక్ష్మణ్ రవి కిరణ్ చంద్రయ్య దాసు సతీష్ శ్రీనివాస్ అభిమానులు,పార్టీ శ్రేణులు ఘనంగా నివాళులు అర్పించారు.

# "వీబీ- జీ రామ్ జీ చట్టం " మెరుగైన ఫలితాలే లక్ష్యంగా మోది సర్కార్

**-ప్రజలకు మేలు జరిగే విషయాలు, అంశాలు కాంగ్రెస్ కు నచ్చదు. అందుకే వీబీ- జీ రామ్ జీ చట్టం పై దుష్ప్రచారం**

**- బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు మారుతి కిరణ్ కుమార్ బోనేటి**




**కరీంనగర్ టౌన్ జనవరి 18( ప్రజా జ్యోతి):** వీబీ- జీ రామ్ జీ చట్టం ద్వారా కనీస వేతనాలకు పూర్తి రక్షణలభిస్తుందని, పాత ఎంజీఎన్ఆర్జీఏ చట్టాన్ని 'వీబీ- జీ రామ్ జీ' చట్టం నీరుగార్చడం లేదని, మెరుగైన ఫలితాలు లక్ష్యంగా చేపట్టిన దిద్దుబాటు చర్య ఇది అని, "వికసిత్ భారత్ గ్యారంటీ ఫర్ రోజ్‌గార్, ఆజీవికా మిషన్(గ్రామీణ)" చట్టంపై కాంగ్రెస్, ఇతర ప్రతిపక్షాలు చేస్తున్న దుష్ప్రచారాలు , అసత్య ప్రచారాలను నమ్మవద్దని , వీ బీ జి రామ్ జీ చట్టంలోని వాస్తవాలను ప్రజలందరూ గ్రహించాలని బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులుమారుతి కిరణ్ కుమార్ బోనేటి అన్నారు. ఆదివారం రోజున బిజెపి జిల్లా శాఖ, ప్రోగ్రాం కో జిల్లా కన్వీనర్ కరివేద మహిపాల్ రెడ్డి ఆధ్వర్యంలో కరీంనగర్లోని రైకుర్తిలో గల సాయి మహాలక్ష్మి గార్డెన్ లో వీ బీ-- జి రామ్ జీ చట్టం 2025 జిల్లా కార్యాలశాల ప్రోగ్రాం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ 'వికసిత భారత్లగా ఎదగాలన్న దేశ ఆకాంక్షలకు అనుగుణంగా.. 2047 నాటికి ఆ లక్ష్యాన్ని చేరుకునేలా ఓ స్పష్టమైన ప్రణాళికను వీబీ- జీ రామ్ జీ చట్టం అందిస్తుందన్నారు."జాతీయ అభివృద్ధి ప్రాధాన్యాలతో గ్రామ పంచాయతీలను అనుసంధానించడం ద్వారా.. ఉపాధి కల్పనలోనూ, సుస్థిర - సమ్మిళిత గ్రామీణాభివృద్ధిలోనూ వీబీ- జీ రామ్ జీ చట్టం కీలక పాత్ర పోషిస్తుంది" అని ఆయన అన్నారు. కనీస వేతనాలు తగ్గుతాయన్న ఆందోళనలను ఆయన తోసిపుచ్చారు. కొత్త చట్టం కింద కనీస వేతనాలకు పూర్తి స్థాయి రక్షణ ఉంటుందని స్పష్టం చేశారు.గ్రామీణ మౌలిక సదుపాయాలను బలోపేతం చేయడం, గ్రామ స్థాయిలో ప్రాథమిక సదుపాయాలను అందించడం వీబీ- జీ రామ్ జీ చట్టం లక్ష్యమని ఆయన పేర్కొన్నారు. తద్వారా గ్రామీణప్రాంతాల్లోజీవననాణ్యతగణనీయంగామెరుగుపడుతుంద న్నారు.సంస్థాగత సంస్కరణలను ప్రస్తావిస్తూ, మూడు అంచెల్లోనూ ఉన్న పంచాయతీ రాజ్ సంస్థల అధికారిక భాగస్వామ్యం ద్వారా ఈ చట్టం వికేంద్రీకృత ప్రణాళిక, పర్యవేక్షణలను బలోపేతం చేస్తుందన్నారు. పనుల్లో నాణ్యత, జవాబుదారీతనం లక్ష్యంగా.. ఈ చట్టం జిల్లా స్థాయిలో పర్యవేక్షణను మరింత మెరుగుపరుస్తుందని తెలిపారు.కొత్త చట్టం వీబీ- జీ రామ్ జీని ప్రవేశపెట్టడమంటే పాత చట్టాన్ని నీరుగార్చడం కాదని ఆయన వ్యాఖ్యానించారు. ఎంజీఎన్ఆర్జీఏ చట్టానికి సవరణలు చేయాల్సిన ఆవశ్యకతను ఆయన ప్రముఖంగా ప్రస్తావించారు. మెరుగైన ఫలితాలే లక్ష్యంగా ప్రధాని మోదీ నాయకత్వం చేపట్టిన దిద్దుబాటు చర్యగా దీనిని ఆయన ఈ సందర్భంగా అభివర్ణించారు. ముఖ్యంగా ఇప్పటివరకు 100 రోజులు పని కల్పించేవారు.. నేడు కొత్త చట్టం ద్వారా 125 రోజులకు ఉపాధి కి హామీ లభిస్తుందన్నారు. నిర్ణీత సమయంలో పని కల్పించనప్పుడు నిరుద్యోగ భత్యం అందించే నిబంధనను మరింత బలోపేతం చేశారని ఆయన తెలిపారు. ఈ చట్టం కింద కనీసం 50 శాతం పనులను నేరుగా గ్రామపంచాయతీల ద్వారా అమలు చేస్తారని, ఇది స్థానికులకు పని కల్పిస్తుందని, గ్రామ నిజ అవసరాలకు అనుగుణంగా అభివృద్ధిని నిర్ధారిస్తుందన్నారు. వికసిత గ్రామాలు , గ్రామ స్వరాజ్యంపై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సంకల్పాన్ని ప్రతి గ్రామానికి తీసుకు వెళ్లడానికి ఈ చట్టం ఒక బలమైన సాధనం అన్నారు. ఈ చట్టంపై కాంగ్రెస్, ఇతర ప్రతిపక్షాలు అనవసర రాద్ధాంతం చేసి ప్రజలను తప్పుదారి పట్టించడం సిగ్గుచేటన్నారు. , ప్రజలకు మేలు జరిగే విషయాలు, అంశాలు కాంగ్రెస్ కు నచ్చకనే వీబీ- జీ రామ్ జీ' చట్టం పై దుష్ప్రచారం , అసత్య ప్రచారాలు... అనవసర రాద్ధాంతం. చేస్తుందని ఆయన మండిపడ్డారు.చట్టంపై ఎలాంటి అపోహలు ఆందోళనలకు ప్రజలు గురికాకుండా, వాస్తవ విషయాలను గ్రహించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. అనంతరం బిజెపి జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణా రెడ్డి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో బిజెపి మాజీ జిల్లా అధ్యక్షులు బాస సత్యనారాయణ రావు, పార్లమెంటు కన్వీనర్ బోయినిపల్లి ప్రవీణరావు, కిసాన్ మోర్చా రాష్ట్ర నాయకులు సింగిరెడ్డి కృష్ణా రెడ్డి , కన్నబోయిన ఓదెలు, రంగు , బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు భాస్కరాచారి , గుర్రాల వెంకట్ రెడ్డి , ఆకుల రాజేందర్ , రాష్ట్ర జిల్లా నాయకులు, మండల అధ్యక్షులు, ప్రోగ్రాం కన్వీనర్లు కో కన్వీనర్లు తదితరులు పాల్గొన్నారు.

# కోరుట్లలో గంజాయి సరఫరా చేస్తున్న నలుగురు యువకుల అరెస్ట్

**100 గ్రాముల గంజాయి, రెండు బైక్‌లు, మూడు సెల్‌ఫోన్లు స్వాధీనం**



**కోరుట్ల, జనవరి 18 ప్రజాజ్యోతి:** కోరుట్లపట్టణంలోగంజాయి సరఫరాను అరికట్టేందుకు పోలీసులు కఠిన చర్యలు చేపట్టారు. కోరుట్ల ఎస్సై చిరంజీవి ఆధ్వర్యంలో చేపట్టిన ప్రత్యేక వాహన తనిఖీల్లో నలుగురు యువకులు గంజాయి సరఫరా చేస్తూ పోలీసుల చేతికి చిక్కారు. ఆదివారం కోరుట్ల పట్టణంలో గంజాయిని సరఫరా చేస్తున్నారనే నమ్మదగిన సమాచారం మేరకు పోలీసులు కల్లూరు రోడ్‌లో వాహన తనిఖీలు నిర్వహించారు. ఈ క్రమంలో రెండు బైక్‌లపై గంజాయిని తీసుకెళ్తుతూ అనుమానాస్పదంగా కనిపించిన నలుగురు వ్యక్తులను ఆపి తనిఖీ చేయగా, వారి వద్ద నుండి 100 గ్రాముల గంజాయి లభ్యమైంది. అరెస్ట్ అయిన వారిలో పసుపుల మణి సాయి, కండ్లె రోహిత్, బియ్యం దీపక్, వనతడుపుల మనోహర్ లు ఉన్నారు. పోలీసుల విచారణలో వీరు ఒక గుర్తు తెలియని వారిలో ఉన్న వ్యక్తి నుండి గంజాయిని కొనుగోలు చేసి, కోరుట్ల పట్టణం మరియు మండల ప్రాంత ప్రజలకు అమ్మేందుకు వెళ్తున్నట్లు వెల్లడైంది. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు ఎస్సై ఎం. చిరంజీవి తెలిపారు. ఈ సందర్భంగా ఎస్సై చిరంజీవి మాట్లాడుతూ, గంజాయిని అమ్మిన, త్రాగిన, సరఫరా చేసిన వారిపై చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకుంటామని, అవసరమైతే హిస్టరీ షీట్లు తెరవడం, పీడీ యాక్ట్ కేసులు నమోదు చేయడం జరుగుతుందని అన్నారు. యువత మత్తు పదార్థాలకు అలవాటు పడి తమ భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని సూచించారు. ఇప్పటికే గంజాయి సంబంధిత అనేక కేసులు నమోదు చేసినట్లు తెలిపారు. మత్తు పదార్థాల అక్రమ రవాణాపై ఇకపై మరింత కఠిన వైఖరి అవలంబిస్తామని స్పష్టం చేశారు.

# ప్రజలు అభివృద్ధి కోరుకుంటుర్రు

**హత్య రాజకీయాలను కాదు-జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్**

**జగిత్యాల ప్రతినిధి,జాన్18 ప్రజాజ్యోతి..**జగిత్యాల జిల్లా కేంద్రంలోని



మోతే పార్టీ కార్యాలయంలో జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ మీడియా సమావేశంలోమాట్లాడుతూ ముఖ్యమంత్రి ని జగిత్యాల అభివృద్ధి కి నిధులు కోసం కలవగా బి ఆర్ ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు అసత్య ఆరోపణలుచేసి, కార్యకర్తలను రెచ్చగొట్టి నా ఇల్లు,హాస్పిటల్ పై దాడి చేయించారు కానీ, జిల్లా అధ్యక్షునిగా ,నా నుండి కనీసం నా వివరణ కూడా కోరలేదు.. అదే విధంగాకాంగ్రెస్ సీనియర్ నాయకులు కాంగ్రెస్ వారి ఇంటి పార్టీ అయినట్టు ఇష్టా రీతిన మాట్లాడుతున్నారని,ప్రభుత్వం తో కలసి జగిత్యాల అభివృద్ధి కోసం పనిచేస్తున్నా ,జగిత్యాల అభివృద్ధి నీ ప్రజలు గమనిస్తున్నారు.ఎవరు ఎలాంటి ఆరోపణలు చేసినా ప్రజలు గమనిస్తారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డ తర్వాత డబల్ బెడ్ రూం ఇండ్ల కోసం ముఖ్యమంత్రి ని కలిశాకనే 34 కోట్లు మంజూరు అయ్యాయి.జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణంలో ప్రతి వార్డులో అభివృద్ధి పనులు జరుగుతున్నాయి.రాష్ట్రంలో అత్యధిక నిధులు జగిత్యాలకు వచ్చాయి అని అన్నారు,నరికేస్తా చంపేస్తా అంటే అది రాజ్యాంగమా... ప్రజలు అభివృద్ధి కోరుకుంటారు కానీహత్య రాజకీయాలు కాదు...రాజ్యాంగం లో ఏ ఆర్టికల్ లో కూడా నరికేస్తా అనే పదం లేదు..సీనియర్ నాయకులు గా ఉండి హింస ను ప్రోత్సహించరాదు, ప్రజలకు, కార్యకర్తలకు ఆదర్శంగా నిలవాలి ,కానీప్రెస్ మీట్ పెట్టుడు కాదు, అభివృద్ధి పనులు కావాలి...మీ హయం లో నూకపల్లి లో ఇందిరమ్మ ఇళ్ల కు 2009 నుండి 14 వరకు స్థల సేకరణ,నిర్మాణం చేశారు,కాంగ్రెస్ హయాంలో ఎందుకు ఇండ్ల నిర్మాణం సీనియర్ నాయకులు పూర్తి చేయలేదు...మీకు ఎన్ని నెలలు జెండా మోస్తే టీడీపీ టికెట్ వచ్చింది..ఎన్టీఆర్ వెన్నుపోటు పొడిచి నాదెండ్ల భాస్కర్ కు మద్దతు ఇచ్చారు ,ఆ తర్వాత కాంగ్రెస్ ఎమ్మెల్యే టికెట్ తీసుకున్నారు కదా, అప్పుడు మీరు పార్టీ పురాయించలేదా ..రాష్ట్రం లో పార్టీ గెలుపు కోసం గెలుపు గుర్రాలకు టికెట్ ఇవ్వాల్సి వస్తుంది..2014 మున్సిపల్ లో టీడీపీ జెండా మోసిన వారికి,ఎన్నికల్లో అప్పుడే వచ్చిన వారికి కాంగ్రెస్ టికెట్ ఎలా ఇచ్చారు,కేసీఆర్ ఇతర పార్టీ ల నుండి ఎమ్మెల్యే లను చేర్చుకున్నపుడు ఎమ్మెల్యే గా ఉండి సీనియర్ నాయకులు ఒక్కసారైనా ప్రశ్నించారా,ఇప్పుడు ఎందుకు లీడర్ ఆఫ్ ది హౌస్, క్యాబినెట్ హోదా భట్టి విక్రమార్క కు రాలేదు,అనాడు ఎందుకు ప్రశ్నించలేదు,నేను ప్రభుత్వం తో కలిసి పని చేయటం పై చట్టానికి జవాబు ఇస్తా,సీనియర్ నాయకులకు ప్రశ్నించే హక్కు ఏ మాత్రం లేదు,నాడి స్పీకర్ పరిధిలో ఉంది అని కాంగ్రెస్ ప్రభుత్వం అనుకూలంగా ఉన్న వారికి మున్సిపల్ ఎన్నికల్లో ఓటు వేసి గెలిపించాలి అని అన్నారు ...బి అర్ ఎస్ పార్టీ అధ్యక్షులు 1996 లో ఇండిపెండెంట్ , తర్వాత అర్ టి సి జోనల్, జడ్పీటీసీ గా టీడీపీ నుండి పని చేశారు.అప్పుడు ఎన్ని ఏండ్లు జెండా లు మోశారు అని అన్నారు,కోరుట్ల కు ఇంజనీరింగ్ కాలేజీ వస్తేహైదరాబాద్ కు తరలించారని,నడుమంత్రపు సిరి తో అహం తో మాట్లాడడం పనికిరాదని అన్నారు,మీడియా సమావేశంలో మాజీ మున్సిపల్ చైర్మన్ గిరి నాగభూషణం, మాజీ ఏఎంసీ చైర్మన్ కోలుగురి దామోదర్ రావు ,సీనియర్ నాయకులు గట్టు సతీష్ అబ్దుల్ ఖాదర్ ముజాహిద్ అడువల లక్ష్మణ్, దుమాల రాజ్ కుమార్ ,శ్రీనివాస్ తిరుమలయ్య ,కూసరి అనిల్ ,తోటమల్లికార్జున్ , నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి. కార్యకర్త పాడే మోసిన జిల్లా అధ్యక్షుడు నాయకులు

**కాల్వ శ్రీరాంపూర్ జనవరి 18 (ప్రజా జ్యోతి):**కాల్వ శ్రీరాంపూర్



మండలంలోని తారుపల్లి గ్రామానికి చెందిన .బాలకృష్ణ రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. మృతుడి అంత్యక్రియల్లో. బిజెపి పార్టీ జిల్లా అధ్యక్షుడు. కర్రె సంజీవరెడ్డి. తో పాటు జిల్లా నాయకులు ఆదివారం రోజున.పాల్గొని ఆయన పా డే.మోశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు కాసగోని నిర్మల. చౌదరి మహేందర్. కిషన్ మోర్చా జిల్లా అధ్యక్షులు .గూడెం జనార్దన్ రెడ్డి. మండల అధ్యక్షుడు చిలువేరు సంపత్ కుమార్. నాయకులు నల్ల మనోహర్ రెడ్డి. మాజీ సర్పంచ్ కాసర్ల తిరుపతిరెడ్డి. మండల ఉపాధ్యక్షుడు చల్ల చంద్రమౌళి. తదితరులు పాల్గొన్నారు.

# ఆదివారం అమావాస్య సందర్భంగా కోసనపల్లి కాలబైరవ స్వామి దేవాలయములో ఘనంగా పూజలు

**-ఆదివారం అమావాస్య సందర్భంగా విశేష పూజలు -భక్తుల తో కిక్కిరిసిన ఆలయ పరిసరాలు**

**-భక్తులచే కూష్మాండదీపాల పూజలు**



**జగిత్యాల రూరల్, జనవరి 18,ప్రజాజ్యోతిః**
జగిత్యాల జిల్లా లోని గొల్లపెల్లి మండలం కోసనపల్లి గ్రామ ఆలయంలో మాఘ ఆదివారం అమావాస్య సందర్భంగా కలాబైరావ ఆలయంలో ఘనంగా పూజలు నిర్వహించారు. మనిషిలోని నేను అనే అహంకారానికి బ్రహ్మ అనిపేరు.కాలభైరవత్వం ఈ అహంకారాన్ని పోగొడుతుంది.అలా బ్రహ్మ దేవుడి అహంకారాన్ని బంగం చేసిన వాడు కాలబైరవుడు. కాల భైరవుడు శివుడి నుంచి ఉ ద్భావిన్చినావాడు నా అంతా వాడు లేడు అని విర్రవిగాకుడదని కాలభైరవ కథ చెబుతుంది. ఆదివారం అమావాస్య చాలా శ్రేష్టమైన రోజు అమావాస్య రోజు చేసే ఏ కార్యమైనా చాలా గొప్ప ఫలితాన్ని ఇస్తుంది. ముఖ్యంగా పితృదేవతలకు సమర్పించి దానాలు వంటి వాటి వలన ఎంతో పుణ్యఫలం లభిస్తుంది అని ప్రజల విశ్వాసం అమావాస్య రోజు ముఖ్యంగా కాల భైరవుడిని, కాళీక మాతను, దుర్గా దేవిని, విశేషంగా పూజించే రోజు అలాగే పరిహార మంత్రాలు జపం చేస్తున్న వాళ్ళు ఉద్ది గారెలు బెల్లం పానకం నైవేద్యం పెట్టి అధికంగా అమావాస్య రోజు జపము చేసి విశేషంగా జపం చేస్తున్న దేవతను పూజించాలి.అది ఏ ఉ పాసనా దేవత అయినా అవే నైవేద్యంగా పెట్టి ఆ ప్రసాదాన్ని ఒక రెండు వడలు అయినా కుక్కకు పెట్టాలి. అమావాస్య రోజున పూజించాలి అనుకునే వారు. అమావాస్య రోజు భైరవ ఉపాసన చాలా విశేషం కుటుంబ కలహాలు, ఆస్తి గోడవలు, శత్రు బాధలు, అనుమానాలు, వృత్తి వ్యాపారాలకు ఉన్న నరదిష్ఠి మొత్తం అమావాస్య రోజున భైరవుడు ఆరాధన చేయడం ద్వారా తొలగి పోతుంది అని భక్తుల విశ్వసాం ఈ పూజలు ముఖ్యంగా సాయంత్రం చేయాలి అని అర్చకులు తెలియచేశారు.ప్రతి అమావాస్య రోజున సాంబ్రాణి పైన తెల్ల ఆవాలు వేసి బైరవుడిని స్మరిస్తూ ఇల్లంతా ధూపం వేయాలి, తర్వాత సాంబ్రాణి పైన బిర్యానీ ఆకులు వేసి మీ భర్త పిల్లలకు ఆ సాంబ్రాణి వేయాలి తరచుగా కిందపడటం దెబ్బలు దిష్టి దోషాలు పోతుంది. బైరావుడిని తీపి పదార్ధంలో లడ్డు అంటే ఇష్టం అది పెట్టగలిగితే ఆ రోజు నైవేద్యంగా పెట్టి కుక్కకు ఆహారంగా వేయండి శత్రు బాధలు మిమల్ని భయపెడుతున్న బాధలు తొలగిపోతుంది అని పండితులు వివరించారు. ఈ కాలభైరవ ఆలయము జగిత్యాల జిల్లాలోని గొల్లపెల్లి సమీపంలో 5కి మీ దూరంలో వెలసిన ఈ క్షేత్రం కోసన పెల్లి గ్రామం అతి పురాతనమైనది అని చెబుతారు అనారోగ్యం తో బాధపడే వారు ఇక్కడకి వచ్చి స్వామి వారి ఆశీస్సులతో అరోగ్యవంతులు అవుతారని ప్రజల విశ్వాసం ఈ ఆలయంలో ముఖ్యంగా కూష్మాండ (గుమ్మడికాయ) దీపం తో పూజలు చేస్తుంటారు. ఈ విశిష్టతను పండితులు వివరిస్తూ గుమ్మడి కాయతో ఎన్నో పరిహారాలు సూచించింది శాస్త్రం.అందులో కూష్మాండ దీపం అనివివరించారు. నరదృష్టి, నర ఘోష, ఆర్ధిక సమస్యలు, అప్పుల బాధలు, ఇంట్లో నెగిటివ్ ఎనర్జీ ఎక్కువ అవ్వడం, కుటుంబ కలహాలు, భూతపిశాచ బాధలు మొదలైన సమస్యలు ఉన్న వారికి కాల భైరవ తత్వం ప్రకారం మంచి పరిహారం ఈ కూష్మాండ దీపం అని వివరించారు. ఈ కూష్మాండ దీపారాధన విదానము వివరిస్తూ ఈ దీపారాధన బహుళ అష్టమి రోజున కానీ అమావాస్య రోజున కానీ చెయ్యాలి. ధన యోగం కోసం అష్టమి రోజు చెయ్యాలి. జన ఆకర్షణ కోసం అమావాస్య రోజు చెయ్యాలి. ఇలా 19 అమావాస్యలు లేక 19 అష్టములు చేయాలి. ఇది కేవలం ఇంట్లో చేసుకునే దీపారాధన మాత్రమే గుడిలో చేసే విధానం వేరుగా ఉంటుంది. ఒక చిన్న బూడిద గుమ్మడికాయ తీసుకుని దాన్ని అడ్డగ కోసి గింజలు పిక్కలు తీసి దొల్లగ చేసి దానిలో పసుపు రాసి కుంకుమ బొట్టు పేట్టి అందులో నల్ల నువ్వుల నూనె పోసి పెద్ద వత్తులు రెండు వేసి దీపం వెలిగించాలి. ఆ దీపానికి పూజ చేసి దీపం దగ్గర కాల భైరవ అష్టకం 2 సార్లు చదవాలి. ప్రసాదంగా ఖర్జూరం పెట్టండి.ఉదయం బ్రాహ్మి ముహూర్తంలో చేస్తే అద్భుతమైన ఫలితం ఉంటుంది అని పండితులు వివరిస్తున్నారు. ఈ అమావాస్య రోజున ఉపవాసము ఉండాలి ఘన పదార్థం తినకుండా ద్రవ పదార్థం మాత్రమే తీసుకోవాలి అని పండితులు తెలిపారు.ఈ కార్యక్రమంలో భాగంగా విచ్చేసినటువంటి భక్తులకు అన్న ప్రసాద వితరణ చేశారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ ప్రజలు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# నాగారంలో మాఘ అమావాస్య సందర్భంగా రాములోరి జాతర



**కోనరావుపేట: జనవరి.18(ప్రజా జ్యోతి) :**
కొనరావుపేట మండలంలోని మామిడిపెల్లి ధర్మారం నాగారం గ్రామల్లో వెలసిన శ్రీ సీతారామస్వామి మరియు శ్రీ లక్ష్మీనరసింహ స్వామి వారిని భారతీయ జనతా పార్టీ వేములవాడ నియోజకవర్గ ఇంచార్జ్ డాక్టర్ చెన్నమనేని వికాస్ రావు, డాక్టర్ దీప దంపతులు దర్శించుకున్నారు.ఆలయాలకు చేరుకున్న వారికి అర్చకులు, బిజెపి నాయకులు ఘనస్వాగతం పలికారు. అనంతరం వారు స్వామివార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా వికాస్ రావు మాట్లాడుతూ.. నియోజకవర్గ ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఉండాలని ఆ స్వామివారిని ప్రార్థించినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు మిర్యాల్కర్ బాలాజీ, రాష్ట్ర కౌన్సిల్ నెంబర్కిట్టస్వామి, జిల్లా కార్యదర్శి,గోపాడి సురేందర్, డిస్టిక్ కౌన్సిల్ నెంబర్ గొట్టే రామచంద్రం ,బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి,బైరగోని సురేష్ గౌడ్ ,ఉపాధ్యక్షులు ఎడ్ల సుధాకర్, పురుషోత్తం రావు, సుదర్శన్ బేంద్రం శ్రీనివాస్ రెడ్డి, మోతుకు మోహన్, వేల్పుల మహిపాల్, రమేష్, లోకుర్తి శంకర్, జెట్టి విజయ్, బొంగు రవి, బైరగోని శ్రీనివాస్, బర్కం రమేష్, లచ్చి రెడ్డి, ఎల్లారావు, నాగరాజు, మల్లవేణి విజయ్ మరియు బిజెపి నాయకులు, ధర్మారం ఉప సర్పంచ్ గ్రామ వార్డు సభ్యులు పాల్గొన్నారు.

# దూప, దీప నైవేద్య పథకంపై అసత్య ప్రచారాలు మానుకోవాలి

**- భక్తుల విశ్వాసాలను దెబ్బతీసే ప్రయత్నాలు తగవు**

**- ధర్మకర్తల మండలి హెచ్చరిక**



**కథలాపూర్, జనవరి 18(ప్రజాజ్యోతి):** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న దూప దీప నైవేద్య పథకంపై కొందరు కావాలనే అసత్య ప్రచారాలు చేస్తూ ప్రజల్లో అయోమయం సృష్టిస్తున్నారని ధూప దీప నైవేద్య అర్చక సంఘం క్రమశిక్షణ కమిటీ చైర్మన్ వోరుగంటి మాధవాచార్య, జగిత్యాల జిల్లా అధ్యక్షులు కృష్ణమాచార్య ఆందోళన వ్యక్తం చేశారు. ఆదివారం మీడియాతో మాట్లాడుతూ భక్తుల విశ్వాసాలకు, ఆలయ సంప్రదాయాలకు భంగం కలిగించేలా జరుగుతున్న ఈ తప్పుడు ప్రచారాలను వెంటనే మానుకోవాలని వారు డిమాండ్ చేశారు. దీప దూప నైవేద్య పథకం ద్వారా గ్రామీణ ప్రాంతాల్లోని చిన్న, మధ్యతరహా దేవాలయాలకు నిత్య దీపారాధన, నైవేద్యాల కోసం ప్రభుత్వం నిధులు అందజేస్తోందని తెలిపారు. దీని వల్ల ఆలయాల్లో పూజా కార్యక్రమాలు క్రమబద్ధంగా జరుగుతున్నాయని, అర్చకులకు గౌరవ వేతనం అందుతోందని పేర్కొన్నారు. ఈ పథకం భక్తులకు మరింత ఆధ్యాత్మిక ప్రశాంతతను కలిగిస్తోందని చెప్పారు. భక్తులు, ప్రజలు తప్పుడు వార్తలను నవ్వదన్నారు. అపోహలు సృష్టించడం మానుకోవాలని ఈ సందర్భంగా స్పష్టం చేశారు.

# మాఘ అమావాస్య సందర్భంగా బి ఆర్ఎస్ సీనియర్ కార్యకర్త కు సన్మానం



**కొనరావుపేట: జనవరి.18(ప్రజా జ్యోతి):**
కోనరావుపేట మండలం నాగారం గ్రామంలో మాఘ అమావాస్య పర్వదినాన్ని పురస్కరించుకొని బీఆర్ఎస్ సీనియర్ కార్యకర్త పొట్లపల్లి గోపి కుమార్, ను మాజీ జెడ్పిటిసి చెన్నమనేని శ్రీకుమార్, శాలువాతో సన్మానించారు, పండుగ వాతావరణంలో జరిగిన ఈ కార్యక్రమం ఆధ్యాత్మికతతో పాటు రాజకీయ ఐక్యతను చాటాలని అన్నారు.

# బిముల్కనూర్ సర్పంచ్ కి సన్మానం

**ఇటీవలజరిగినగ్రామపంచాయతీఎన్నికల్లో**

**చిగురుమామిడి:18,01,2026 (ప్రజా జ్యోతి):**
మండలం ముల్కనూర్ సర్పంచ్ గా సాంబారీ భారతమ్మ కొమురయ్య గెలిచిన నేపథ్యంలో వారినీ అమ్మిగల్ల రాజయ్య( శ్రీనివాస్ నగర్) ఆదివారం రోజున శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఓటేసి గెలిపించిన గ్రామ ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకోవాలని, మంచి పరిపాలన అందించాలని అన్నారు. సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతిఒక్కరికీ అందేలా చూడాలని, ప్రభుత్వం నుంచి పెద్దఎత్తున నిధులు తీసుకొచ్చి గ్రామాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేయాలని ఆకాంక్షించారు. రాజకీయంగా మరిన్ని పెద్ద పదవులు చేపట్టాలని మనస్ఫూర్తిగా కోరుకున్నారు. ఆయన వెంట గడ్డం అనిల్ కుమార్,రమేష్,ప్రశాంత్ తదితరులు ఉన్నారు.



# గ్రామంలో పర్యటిస్తూ ప్రజా సమస్యలను తెలుసుకుంటూ

## సమస్యల పరిష్కారం కోసం నిరంతర కృషి చేస్తున్న సర్పంచ్ కొంకట మౌనిక

**చిగురుమామిడి: 18,01,2026(ప్రజా జ్యోతి) :** ఉదయం నుండి సాయంత్రం వరకు ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా బొమ్మనపల్లి సర్పంచ్ కొంకట మౌనిక,వార్డ్ సభ్యులతో కలిసి గ్రామంలోని పలు వార్డుల్లో పర్యటించి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకుంటున్నారు.వార్డ్ సభ్యులు బదుకోలు దేవేందర్ రెడ్డి,కంది శంకర్,ఆదినారాయణలు 1వ వార్డ్,12వ వార్డ్ లల్లో తిరుగుతు ప్రజల సమస్యలు ప్రత్యేక్షంగా చూసి తెలుసుకొని,గ్రామంలో ఏమన్న సమస్యలు ఉన్నాయా అని అడిగి తెలుసుకొని వాటిని త్వరలో పరిష్కరిస్తామని వారికీ హామి ఇచ్చారు.గ్రామంలో చాలా కాలంగా పెండింగ్ లో ఉన్న ఉపకేంద్రం స్థలాన్ని పరిశీలించారు.ఆరోగ్య ఉపకేంద్ర భవనం పూర్తి కాకపోవడంతో గ్రామ ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందడం లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు.వెంటనే ఆసుపత్రి




భవనం పూర్తి అయ్యేలా దృష్టి పెడతామని పాలకవర్గ సభ్యులు ప్రజలకు తెలిపారు.గ్రామంలోని వాటర్ ట్యాంక్ ను,చెరువు దగ్గర ఉన్న మంచినీటి బావిని పరిశీలించారు.ప్రజలకు త్రాగునీరు అందించడంలో నిర్లక్ష్యం చేయకుండా చూడాలని చెప్పారు.

# ఎన్టీపీసీ టౌన్ క్రికెట్ టోర్నమెంట్ ముగింపు

## విజేతగా ఎన్టీపీసీ-11 జట్టు

**ఎన్టిపిసి,(ప్రజా జ్యోతి), జనవరి 18 :** ఎన్టీపీసీ టౌన్‌లో వంశీ యువసేన ఎన్టీపీసీ నాయకులు ఎండీ జావీద్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఎన్టీపీసీ టౌన్ క్రికెట్ టోర్నమెంట్ విజయవంతంగా ముగిసింది. ఎన్టీపీసీ--11 జట్టు ఆర్గనైజేషన్‌లో, ఎన్టీపీసీ జడ్పీ గ్రౌండ్‌లో రెండు రోజుల పాటు జరిగిన ఈ టోర్నమెంట్‌లో మొత్తం 8 జట్లు పాల్గొన్నాయి.ఉత్కంఠభరితంగా సాగిన ఫైనల్ మ్యాచ్‌లో ఎన్టీపీసీ--11 జట్టు విజేతగా నిలవగా, రాహుల్--11 జట్టు రన్నర్‌అప్‌గా నిలిచింది. టోర్నమెంట్ ముగింపు సందర్భంగా నిర్వహించిన బహుమతి ప్రదానోత్సవంలో ఎన్టీపీసీ ఏఎస్ఐ తిరుపతి, భవాని యూత్ సభ్యులు ముఖ్య అతిథులుగా పాల్గొని విజేతలకు విన్నర్ కప్, రన్నర్‌అప్ కప్ అందజేశారు.అలాగే టోర్నమెంట్‌లో అద్భుత ప్రదర్శన కనబరిచిన షఫీకి బెస్ట్ బ్యాట్స్‌మన్గా, రాహుల్కు బెస్ట్ బౌలర్గా అవార్డులు ప్రదానం చేశారు.ఈ కార్యక్రమంలో ఇంటక్ పెద్దపల్లి అధ్యక్షులు భూమల్ల



చందర్, పసుల ప్రకాష్, ఎండీ, ముజైద్, కృష్ణారెడ్డి, తాని శ్రావణ్, ఆనంద్, మహబూబ్, పప్పీ రెడ్డి తదితరులులిలి పాల్గొని క్రీడాకారులను అభినందించారు.క్రీడల ద్వారా యువతలో ఐక్యత, క్రీడాస్ఫూర్తి పెంపొందుతుందని నిర్వాహకులు పేర్కొన్నారు.

# కేంద్ర ప్రభుత్వం భారతరత్న బిరుదు ఇవ్వాలి

## అభిమానుల డిమాండ్



**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి,(ప్రజా జ్యోతి) ,జనవరి 18:** తెలుగు ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన స్వర్గీయ నందమూరి తారక రామారావు (ఎన్టీఆర్) 30వ వర్ధంతిని పురస్కరించుకుని పెద్దపల్లి పట్టణంలో ఆయన అభిమానులు ఘనంగా నివాళులు అర్పించారు. పట్టణంలోని ప్రగతి నగర్ అయ్యప్ప టెంపుల్ సమీపంలో ఉన్న ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఎన్టీఆర్ అభిమాన సంఘం నాయకులు బొడ్డుపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ, ఎన్టీఆర్ బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి అని, నిరుపేదల గుండెల్లో దేవుడిగా నిలిచారని అన్నారు. ఆనాడు పేద ప్రజల సంక్షేమం కోసం రూపాయికి కిలో బియ్యం, జనతా వస్త్రాలు, నిరుపేదలకు ఇళ్ల పథకం, బీసీలకు 33 శాతం రిజర్వేషన్లు, ఆడబిడ్డలకు ఆస్తిలో హక్కు వంటి అనేక సంచలనాత్మక సంక్షేమ పథకాలను అమలు చేసిన మహానాయకుడు ఎన్టీఆర్ అని కొనియాడారు.సినీ రంగంలో పౌరాణిక, జానపద, సాంఘిక, రాజకీయ చిత్రాల్లో నటిస్తూ శ్రీరాముడు, శ్రీకృష్ణుడు, దుర్యోధనుడు, కర్ణుడు వంటి పాత్రలతో ప్రజల మనసుల్లో దేవుడిగా నిలిచిన ఘనత ఎన్టీఆర్‌కే దక్కిందన్నారు. అలాంటి మహానాయకుడికి కేంద్ర ప్రభుత్వం భారతరత్న బిరుదు ప్రదానం చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ కౌన్సిలర్ భూతగడ్డ సంపత్, కనగర్తి సర్పంచ్ ఎడవల్లి శంకర్, తూముల శ్రీనివాస్, గోపి, శ్రీపతి ప్రభాకర్, బూత్ కురి నర్సింగు, మహమ్మద్ సలీం, ఆసిఫ్, కలువల శంకర్, పాల గోపాల్, దేవరకొండ రాజు, నక్క సంతోష్, ముక్కెర రాజేశం తదితరులులిలి పాల్గొని ఎన్టీఆర్‌కు నివాళులు అర్పించారు.

# ప్రజా సేవలో అలుపెరుగని నాయకుడు

## ఈదునూరి మల్లేష్-33వ డివిజన్ అభివృద్ధిలో మల్లేష్ మార్కు

## మౌలిక సదుపాయాలే లక్ష్యంగా నిరంతర కృషి



**ఎన్టీపీసీ, (ప్రజాజ్యోతి), జనవరి 18:** ప్రజాసేవే పరమావధిగా రాజకీయాలను నిర్వచించుకుంటూ, పదవులకన్నా ప్రజల అవసరాలకు ప్రాధాన్యం ఇచ్చే నాయకత్వానికి 33వ డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షులు ఈదునూరి మల్లేష్ నిలువెత్తు ఉదాహరణగా నిలుస్తున్నారు. గత రెండు సంవత్సరాలుగా డివిజన్ ప్రజల సంక్షేమం, సమగ్ర అభివృద్ధి లక్ష్యంగా క్షేత్రస్థాయిలో ఆయన చేస్తున్న కృషి రాజకీయాలకు కొత్త దిశను సూచిస్తోంది.**సమస్యల గుర్తింపు -- పరిష్కారాల అమలు**డివిజన్‌లోని మౌలిక సమస్యలను ముందుగా గుర్తించి, వాటికి ఆచరణాత్మక పరిష్కారాలు చూపించడంలో మల్లేష్ ప్రత్యేక శ్రద్ధ కనబరుస్తున్నారు. విద్యుత్ సమస్య డివిజన్ ప్రజలను దీర్ఘకాలంగా వేధిస్తున్న నేపథ్యంలో, సుమారు 45 కొత్త విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేయించడంతో పాటు, 3 వైర్ల లైన్లు వేయించి విద్యుత్ సరఫరాను క్రమబద్ధీకరించారు. ఇప్పటికే స్తంభాలు ఉన్నా వైర్లు లేని ప్రాంతాల్లో కొత్తగా వైర్లు వేయించడమే కాకుండా, ప్రతి స్తంభానికి వీధి దీపాలు అమర్చించి రాత్రి వేళల్లో భద్రత, వెలుగు రెండింటినీ అందించారు. ఇది ప్రజలకు భరోసాను కల్పించిన కీలక చర్యగా చెప్పుకోవచ్చు.**మురుగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం:**డివిజన్ అభివృద్ధిలో ప్రధాన అడ్డంకిగా మారిన డ్రైనేజీ సమస్యపై కూడా మల్లేష్ గట్టిగా దృష్టి సారించారు. రావూస్ స్కూల్ నుండి మేర కాలనీ వరకు సుమారు 40 లక్షల రూపాయల వ్యయంతో ఖ+ణ సెంట్రల్ డ్రైనేజీ పనులు పూర్తి చేయించి, మురుగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపించారు. ఈ ప్రాజెక్ట్ ద్వారా ఆరోగ్య సమస్యలు తగ్గడమే కాకుండా, నివాస ప్రాంతాల్లో పరిశుభ్రత మెరుగుపడిందని స్థానికులు అభిప్రాయపడుతున్నారు.**పారిశుధ్యం, సంక్షేమంపై ప్రత్యేక శ్రద్ధ:**అభివృద్ధి అంటే కేవలం నిర్మాణాలు మాత్రమే కాదన్న భావనతో, పారిశుధ్యంపై నిరంతర పర్యవేక్షణ చేపడుతున్నారు. డ్రైనేజీ కాలువలు, అంతర్గత రోడ్లు ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకుంటూ ప్రజారోగ్యానికి పెద్దపీట వేస్తున్నారు. అదే విధంగా, అర్హులైన పేద కుటుంబాలకు కొత్త రేషన్ కార్డులు ఇప్పించి, ప్రభుత్వ సంక్షేమ పథకాలు వారికి అందేలా కీలక పాత్ర పోషిస్తున్నారు.

**ముందుచూపుతో భవిష్యత్ ప్రణాళికలు:**ప్రస్తుత అవసరాలతో పాటు రాబోయే రోజులను దృష్టిలో పెట్టుకుని, డివిజన్‌లోని అంతర్గత రోడ్ల అభివృద్ధికి 56 లక్షల రూపాయలతో ఙూ= సిద్ధం చేయించారు. ఈ ప్రతిపాదనలను స్థానిక ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లగా, త్వరలోనే పనులు ప్రారంభమయ్యే అవకాశముందని ఆయన ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. ఇది డివిజన్ మౌలిక సదుపాయాల్లో మరో కీలక మైలురాయిగా మారనుంది.**ప్రజల మధ్యనే నాయకత్వం:**ఎమ్మెల్యే సూచనల మేరకు ప్రతిరోజూ ఉదయం, సాయంత్రం ప్రజల మధ్యనే ఉండి వారి సమస్యలను నేరుగా వింటూ పరిష్కార దిశగా అడుగులు వేస్తున్నారు. 2004లో సామాన్య కార్యకర్తగా రాజకీయ ప్రయాణం ప్రారంభించిన మల్లేష్, క్రమంగా ప్రజల నమ్మకాన్ని సంపాదించి నేడు ప్రభావవంతమైన నాయకుడిగా ఎదిగారు.రాబోయే కార్పొరేషన్ ఎన్నికల్లో ఆయన కార్పొరేటర్ అభ్యర్థిగా పోటీ చేసి గెలిచి, మరింత ఉన్నత స్థాయిలో సేవ చేయాలని స్థానిక ప్రజలు ఆకాంక్ష వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటివరకు ఆయన చూపిన కార్యదక్షత, ప్రజల పట్ల నిబద్ధతను గమనిస్తే, 33వ డివిజన్ భవిష్యత్తు మరింత అభివృద్ధి బాటలో సాగడం ఖాయమనే విశ్లేషణ రాజకీయ వర్గాల్లో వ్యక్తమవుతోంది.

# మృతుని కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే గండ్ర

**గణపురం ప్రజాజ్యోతి జనవరి 18 :** గణపురం మండలం లక్ష్మారెడ్డిపల్లి గ్రామానికి చెందిన కాంతల పాపిరెడ్డి మృతి చెందగా మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి ఆదివారం వారి కుటుంబ సభ్యులు జైపాల్ రెడ్డి, ఉపేందర్ రెడ్డి, సమ్మిరెడ్డి లను పరామర్శించి, ప్రగాఢ సానుభూతి తెలిపారు. కార్యక్రమంలో వారి వెంట కుటుంబ సభ్యులు, మాజీ పిఎసిఎస్ చైర్మన్ పోరెడ్డి పూర్ణచంద్రారెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షులు ఏడెల్లి మల్లారెడ్డి, నాయకులు కంచరకుంట్ల రవీందర్ రెడ్డి, మొగిలి శ్రీనివాస్, మార్క వేణు, ఒద్దుల లక్ష్మారెడ్డి, గొర్రె సాంబరెడ్డి, ఒద్దుల శ్రీకాంత్ రెడ్డి, ఒద్దుల సమ్మిరెడ్డి, రెడ్డి గణపతిరెడ్డి, తదితరులున్నారు.

# రాంపల్లి డబుల్ బెడ్‌రూమ్‌లలో నూతన కమిటీ ఏర్పాటు

**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి,(ప్రజా జ్యోతి), ప్రతినిధి, జనవరి 18 :** పెద్దపల్లి పట్టణంలోని రాంపల్లి డబుల్ బెడ్‌రూమ్ గృహాలలో నివసిస్తున్న లబ్ధిదారులు తమ కనీస సమస్యలు, మౌలిక సదుపాయాల పరిష్కారానికి నూతన కమిటీని ఏర్పాటు చేసుకున్నారు. ఈ సందర్భంగా ఆదివారం ఉదయం డబుల్ బెడ్‌రూమ్‌లలో నివసిస్తున్న 71 మంది సభ్యులతో కమిటీ ఎన్నిక నిర్వహించారు. ఈ ఎన్నికల్లోఅధ్యక్షులుగా సిరిశెట్టి శ్రీనివాస్, వడ్నాల సంపత్ఉపాధ్యక్షులుగా గంధం రవి, జాడి కిరణ్ప్రధాన కార్యదర్శిగా మిట్టపల్లి శ్రీనివాస్ పిడుగు నరేందర్ప్రచార కార్యదర్శిగా ఎండి సబీర్ భాషఎన్నికయ్యారు. అలాగే గౌరవ అధ్యక్షులుగా ఎం. కనకయ్య, మురళి, అజ్మత్, ఎన్. శ్రీనివాస్, రాజేశం, నర్సింగం, లక్ష్మణ్ తదితరులను నియమించారు. ఈ సందర్భంగా డబుల్ బెడ్‌రూమ్ లబ్ధిదారులు మాట్లాడుతూ, గృహ



సముదాయంలో తాగునీరు, డ్రైనేజీ, రోడ్లు, విద్యుత్ తదితర సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించడమే నూతన కమిటీ ప్రధాన లక్ష్యమని తెలిపారు. మిగిలిన కార్యవర్గ సభ్యులను వచ్చే ఆదివారం మరికొంతమందితో కలిసి నియమించనున్నట్లు పేర్కొన్నారు. డబుల్ బెడ్‌రూమ్‌ల అభివృద్ధి కోసం ఐక్యంగా ముందుకు సాగుతామని కమిటీ సభ్యులు స్పష్టం చేశారు.

# మంత్రి సీతక్కపై అనవసర ఆరోపణలు తగవు

**– అభివృద్ధిని జీర్ణించుకోలేకే బిఆర్ఎస్ నాయకులు దుష్ప్రచారం**

**-రాత్రింబవళ్లు క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ -కొండాయి బ్రిడ్జి రోడ్ల నిర్మాణాలు అద్భుతంగా కొనసాగుతున్నాయి.**

**-కాంగ్రెస్ పార్టీ నాయకులు కురుసం మహేష్**

**ఏటూర్ నాగారం జనవరి 18 ప్రజా జ్యోతి :** మేడారం జాతర వంటి ప్రపంచ ప్రఖ్యాత ఆదివాసీ పండుగను మరింత ఘనంగా నిర్వహించాలనే సంకల్పంతో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి పనులు. మేడారం జాతర మరింత సౌకర్యవంతంగా భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా నిర్వహించాలని లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి పనులపై బిఆర్ఎస్ నాయకులు చేస్తున్న ఆరోపణలు పూర్తిగా రాజకీయ ప్రేరేపితమైనవని స్పష్టమవుతుంది. అని ఏటూర్ నాగారం మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కురుసం మహేష్. గంపల శివ అన్నారు. మంత్రి ధనసరి అనసూయా డాక్టర్ సీతక్క ఆదేశాల మేరకు ములుగు జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్ సూచనల మేరకు ఏటూర్ నాగారం మండలశిలోని కొండాయి బ్రిడ్జి జంపన్న వాగు పై తాత్కాలిక నిర్మించిన రోడ్డు ను ఆదివారం కొండాయి. దొడ్ల. మల్యాల గ్రామ నాయకులతో కలిసి రోడ్డు పనులు పరిశీలించారూ. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. బిఆర్ఎస్ నాయకులు కావాలని తప్పుదారి పట్టిస్తూ విమర్శలు చేయడం దురదృష్టకరం. ముఖ్యంగా మంత్రి డా. దనసరి అనసూయ సీతక్క పై ఆరోపణలు చేయడం పూర్తిగా అనుచితమని ప్రజలు స్పష్టంగా చెబుతున్నారు. అన్నారు. మేడారం జాతర ఏర్పాట్లలో భాగంగా రోడ్లు, వసతి సదుపాయాలు, భద్రత, తాగునీరు, విద్యుత్, పారిశుద్ధ్యం వంటి కీలక అంశాలపై మంత్రి సీతక్క వ్యక్తిగతంగా పర్యవేక్షణ చేస్తూ, రాత్రి వేళల్లో సైతం క్షేత్రస్థాయిలో పర్యటనలు చేసి పనులను పరిశీలించడం ఆమె నిబద్ధతకు నిదర్శనం. ప్రత్యేకంగా కొండాయి బ్రిడ్జి నిర్మాణం, జాతర ప్రాంతానికి వెళ్లే ప్రధాన మార్గాల అభివృద్ధి వంటి పనులు అత్యంత నాణ్యతతో, వేగంగా కొనసాగుతున్నాయి. అయినప్పటికీ



వాటిని 'దుబ్బ రోడ్లు' అంటూ దుష్ప్రచారం చేయడం బిఆర్ఎస్ నాయకుల రాజకీయ ద్వేషాన్ని మాత్రమే బయటపెడుతోంది. ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి పనులు ప్రజల కళ్లముందే అద్భుతంగా సాగుతున్నాయి. వాటిని ప్రత్యక్షంగా చూసిన స్థానికులు, భక్తులు సంతృప్తి వ్యక్తం చేస్తుంటే, రాజకీయ ప్రయోజనాల కోసం అసత్య ప్రచారాలు చేయడం ప్రజాస్వామ్యానికి మచ్చగా మారుతోంది. అభివృద్ధిని అడ్డుకునేలా, ప్రజలను తప్పుదారి పట్టించేలా చేసే ఈ తరహా విమర్శలను ప్రజలు ఇకపై సహించరని స్పష్టమవుతోంది. మంత్రి సీతక్క నిజాయితీ, కష్టపడి చేసే పనితనం మేడారం జాతర అభివృద్ధిలో స్పష్టంగా కనిపిస్తోందని, అభివృద్ధిని జీర్ణించుకోలేకే బిఆర్ఎస్ నాయకులు కాకులమర్రి లక్ష్మణ్ బాబు. బడే నాగ జ్యోతి. భూక్యా జంపన్న లు విమర్శలకు దిగుతున్నారని కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజలు ఘాటుగా స్పందిస్తున్నారు అభివృద్ధి పనులు అడ్డుకోవడం లాంటి పనులు మానుకోకపోతే ప్రజలు తగిన బుద్ధి చెబుతారని అన్నారు.

# క్రీడలు గ్రామ ప్రజల ఐక్యతకు స్ఫూర్తినిస్తాయి

**నర్సంపేట జనవరి 18 (ప్రజా జ్యోతి):** నర్సంపేట పెద్ది యువసేన లక్నేపెల్లి గ్రామ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన క్రీడోత్సవాలలో పాల్గొన్నా మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి నర్సంపేట రూరల్ మండలం లక్నేపెల్లి ఉమ్మడి గ్రామ పంచాయతీ పరిధిలో పెద్ది యువసేన ఆధ్వర్యంలో నిర్వహించిన గ్రామీణ క్రీడోత్సవాల ముగింపు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి, సంక్రాంతి పండుగ సందర్భంగా నిర్వహించిన క్రీడోత్సవాలు గ్రామ ప్రజల యొక్క ఐక్యతను తెలియజేస్తాయి యువత ముఖ్యంగా ఇలాంటి క్రీడలు నిర్వహించడం వల్ల క్రీడా స్ఫూర్తి పెంపొందుతుంది గ్రామీణ ప్రాంతాలలో, గ్రామీణ క్రీడోత్సల వలన మానసిక ఉల్లాసం, ఆరోగ్యం లభిస్తుంది. ఈ క్రీడోత్సవాలను నిర్వహించిన లక్నే పెల్లి గ్రామ బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖకు పెద్ది యువసేన సభ్యులకు,



ప్రజాప్రతినిధులకు యువకులకు ,క్రీడోత్సవాల్లో పాల్గొన్న గ్రామస్తులందరికీ నా శుభాకాంక్షలు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు గ్రామ పార్టీ అధ్యక్షుడు, మండల యూత్ అధ్యక్షుడు, మాజీ సర్పంచ్లు, ఉప సర్పంచ్ వార్డు మెంబర్లు యూత్ నాయకులు , గ్రామ పార్టీ నాయకులు గ్రామస్తులు క్రీడాకారులు,మహిళలు పాల్గొన్నారు.

# ఘనంగా ఎన్టీఆర్ వర్ధంతి వేడుకలు



**మంగపేట, జనవరి 18 ప్రజా జ్యోతి:** తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడు, మాజీ ముఖ్యమంత్రి, విశ్వవిఖ్యాత నటసార్వభౌముడు, దివంగత నందమూరి తారకరామారావు 30వ వర్ధంతి వేడుకలను ఆదివారం మంగపేట మండల కమ్మ సంఘం, ఎన్టీఆర్ అభిమానులు, టీడీపీ అభిమానుల ఆధ్వర్యంలో మంగపేట మండల కేంద్రంలో, వాడగూడెం గ్రామంలో ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని గంపోనిగూడెంలో ఎన్టీఆర్ చిత్రపటానికి, వాడగూడెంలో ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళు లర్పించారు. ఈ సందర్భంగా శ్రీ గణపతి దేవ కాకతీయ కమ్మ సంఘం ములుగు జిల్లా అధ్యక్షులు సూరపనేని నాగేశ్వరరావు, తెలుగుదేశం పార్టీ మంగపేట మండల అధ్యక్షుడు భవనం శ్రీనివాసరెడ్డి, పలువురు ఎన్టీఆర్ అభిమానులు మాట్లాడుతూ నిరుపేదల ఆరాధ్యుడు ఎన్టీఆర్ అని, తెలుగు జాతి ఔన్నత్యాన్ని, ఖ్యాతిని ప్రపంచం నలుమూలలా చాటి చెప్పిన మహానీయుడని కొనియాడారు. బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి పాటుపడి, పేద ప్రజల కోసం ఎన్నో పథకాలు ప్రవేశపెట్టి అమలు చేసిన ఘనత ఎన్టీఆర్ కే దక్కుతుందన్నారు. సమాజమే దేవాలయం ప్రజలే దేవుళ్లు అన్న సూక్తిని మొదటిసారిగా రాజకీయాలకు పరిచయం చేసిన మానవతావాది, నిరుపేదల జీవితాల్లో వెలుగు నింపిన మహనీయుడు ఎన్టీఆర్ అని కొనియాడారు. కిలో రెండు రూపాయలకే బియ్యం పథకం, తెలంగాణ సమాజాన్ని పట్టిపీడిస్తున్న పటేల్ పట్వారి వ్యవస్థ నిర్మూలన, మండల వ్యవస్థ ద్వారా ప్రజల వద్దకు పాలన, స్థానిక ఎన్నికలలో రిజర్వేషన్లు, బీసీ సాధికారత, ఎస్సీ ఎస్టీ మైనార్టీ పథకాలు, ఆడపడుచులకు ఆస్థిలో సమాన హక్కు, మహిళా రిజర్వేషన్లు బలపరిచిన ఘనత ఎన్టీఆర్ కి దక్కుతుంది. సినీ, రాజకీయ రంగాల్లో మకుటం లేని మహారాజుగా నిలిచిన అన్న ఎన్టీఆర్ తెలుగు ప్రజల గుండెల్లో చిరకాలం నిలిచిపోతారని అన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీ గణపతి దేవ కాకతీయ కమ్మ సంఘం ములుగు జిల్లా అధ్యక్షులు సూరపనేని నాగేశ్వరరావు, కమ్మ సంఘం నాయకులు, టీడీపీ నాయకులు, ఎన్టీఆర్ అభిమానులు కొత్త గోపాల్ రావు, కొత్త శ్రీనివాసరావు, భవనం శ్రీనివాసరెడ్డి, జాగర్లమూడి నాగేశ్వర రావు, మన్నెం నాగేశ్వర రావు, నర్ర శివప్రసాద్, ఎల్వీజీ.నాయుడు, వల్లెపల్లి శివప్రసాద్, తోట రమేష్, నల్లూరి పద్మారావు, బండ్ల మధు ప్రసాద్, మోర్తాల భాస్కరరెడ్డి, పోతుమర్తి రమేష్, దూళిపాల విజయ్, పోలిన హరిబాబు, యడ్లపల్లి నాగేశ్వర రావు, సోంపల్లి రామకోటేశ్వర రావు, గంటా రామారావు, నల్లూరి పేరయ్య, కంచర్ల రాంబాబు, పాలేటి ఆంజనేయులు, పొన్నం రాంబాబు, సోలిపురం కుమారస్వామి రెడ్డి, యర్రం నరేందర్రెడ్డి, పొద ధర్మతేజ, కాకర్ల శ్రీనివాసరావు, గోదా శ్రీనివాసరెడ్డి, కాంద్రు నాగేశ్వరావు , ముళ్ళపూడి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేసిన

**-ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి**

**నర్సంపేట జనవరి 18 (ప్రజా జ్యోతి):** నర్సంపేట, మున్సిపాలిటీ పరిధిలోని ముత్తోజిపేట గ్రామంలో 80 లక్షలతో సెంటర్ లైటింగ్స్, నాలుగో వార్డులో 30 లక్షలతో అంతర్గత సీసీ రోడ్ల నిర్మాణానికి,అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేసిన నర్సంపేట నియోజకవర్గ శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు గ్రామ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

